


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 13 సెప్టెంబర్ 2025

పేజీలు 14





## జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖలో..

# అవినీతి తిమింగలం

జిల్లా కేంద్రమైన స్త్రీ శిశు సంక్షేమ శాఖలో... ఓ ఉద్యోగి... కాదు... కాదు... అవినీతిలో ఆయనో ... అనకొండ. ఆ శాఖకు ఆ ఉద్యోగి ఫెవికాల్ వీరునిగా పాతుకు పోయారు. ఆ శాఖలో ఎక్కడ ఏం జరుగుతుందో ఆయనకు అణువణువునా తెలుసు... అదే ఆయన అవినీతి అక్రమార్జనకు కలిసొచ్చిన అంశం. ఆ శాఖలో ఎవరిని ఎలా భయపెట్టాలో... ఎలా బుట్టలోకి వేసుకోవాలో... ఎలా బెదిరించాలో.... బెదరకపోతే వారిపై ఎలాంటి నిందలు వేయాలో ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. వీటితోపాటు తనకున్న రాజకీయ పలుకుబడితో జిల్లా నే తన గుప్పెట్లో పెట్టుకున్నాడు అన్న విమర్శలు ఆ శాఖ వర్గాలే బహిరంగంగా వ్యక్తం చేసే పరిస్థితి ఉంది.

శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి/ పుట్టపర్తి మేజర్ న్యూస్

- రాజకీయ పలుకుబడితో జిల్లా వ్యాప్తంగా ఆ శాఖనే గుప్పెట్లో పెట్టుకుని గడగడలాడిస్తున్న ఉద్యోగి
- ఏ ఉన్నతాధికారి వచ్చినా ఆ చిరుద్యోగికి సలాం కొట్టాల్సిందే
- ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీని మచ్చిక చేసుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య
- జిల్లాని శాసించే అధికారిని సైతం అంతర్గత సమావేశంలో లెక్క చేయని వైనం
- ఆయన అడిగినంత ఆమ్యమ్యాలు ఇవ్వాల్సిందే..
- లేదంటే శంకర గిరి మాన్యాలు తప్పదు
- ఆ ఉద్యోగి అక్రమార్జన రూ. వందల కోట్లే

జిల్లా వ్యాప్తంగా ఆ శాఖలో ఎక్కడ చీమ చిటుక్కుమన్నా ముందు ఆయనకు తెలియాల్సిందే. ఆ శాఖలో జరుగుతున్న తథంగామంతా ఆయన కు తప్ప మరి ఎవరికి ముందుగా తెలిసిన ఆయన తట్టుకోలేరు.. అలాంటి ప్రాంతంలో పనిచేసే అధికారులు చిరుద్యోగులకు ముప్పు తిప్పులు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపించే వరకు వదిలిపెట్టని నైజం ఆయనది. వీటిని బట్టి చూస్తే ఆ శాఖను ఏ స్థాయిలో తన గుప్పెట్లో పెట్టుకొని శాసిస్తున్నాడో అంటే తెలిసిపోతుంది. ఆ శాఖలో ఆయనంటే తలెత్తిపోతుండడంతో జిల్లా వ్యాపితంగా ఉద్యోగులంతా భయపడే పరిస్థితి ఏర్పడిందన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా

మిగతా 3లో




## ఉపాధి పనుల్లో

# అక్రమాలు ఎత్తి చూపారు

### రూ.14.40 కోట్ల పనులకు రికవరీ మాత్రం రూ.47 వేలు మాత్రమే

### ఇది సామాజిక తనిఖీలో వెలుగు చూసిన విడ్డూరం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలంలో గత పదిరోజులుగా గత 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు జరిగిన రూ.14.40 కోట్లతో 1250 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ విభాగం క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. తుదిదశగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీడీఓ కొండన్న అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కు డ్వామా ప్రొసీడింగ్ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, ఏపీడీ రాజారావు, ఏపీఓ రవి, టీఏ దేవరాజ్, అంబుడ్స్ మెన్ శివారెడ్డి హాజరయ్యారు.

మిగతా 2లో



## ఆర్డీటి సేవల నిలుపుదలపై

# అనంతలో పెల్లుబికిన ఆగ్రహం



- దళిత సంఘాల ఆధ్వర్యంలో వేల మంది గ్రామీణ ప్రజలు జిల్లా కలెక్టరేట్ ముట్టడికి యత్నం
- బ్యారికేడ్లను తొసుకెళ్లి కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నం... అడ్డుకున్న పోలీసులు
- కలెక్టరేట్ ఎదుట ప్రధాన రహదారిపై రెండుగంటల పాటు బైఠాయింపు... స్తంభించిన ట్రాఫిక్
- కష్టాల్లోనూ..పేదరికంలోనూ అండగా నిలిచిన ఆర్డీటిని ప్రాణత్యాగాలతోనైనా నిలుపుకుంటామని హెచ్చరిక

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్డీటి సేవల నిలుపుదలపై అనంతపురము జిల్లాలో గ్రామీణ ప్రాంత ప్రజల ఆగ్రహం పెల్లుబికింది. ప్రభుత్వాలు చేయలేని..మార్చలేని మా బతుకులను ఆర్డీటి సంస్థ తన సేవల ద్వారా మా బతుకుల్లో వెలుగులు నింపిందని..అలాంటి సంస్థను నిలిపివేస్తే..ఊరుకోమని..ఎంతటి త్యాగాలు, పోరాటాల ద్వారానైనా కాపాడుకుంటామని ప్రజలు, దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. ఆర్డీటి సంస్థకు ఎఫ్ఆర్‌సీఏ (ఫారెన్ కంట్రిబ్యూషన్ రెన్యువల్ యాక్ట్)ను రెన్యువల్ చేయాలని..కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఆర్డీటి సేవలు పొందిన గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రజలు, పనిచేసిన ఉద్యోగులు, సిబ్బంది వేల సంఖ్యలో తరలివచ్చారు. సేవ్ ఆర్డీటి...పేర్లుతో ప్లకార్డులు పట్టుకుని ధర్నాలో పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ ఎదుట ఉన్న ఆర్డీటి వ్యవస్థాపకులు ఫాధర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒక్కసారిగా దళిత సంఘాల నాయకులు, మహిళలు,

మిగతా 2లో

## జిల్లా అభివృద్ధికి సహకరించిన

# అందరికీ ధన్యవాదాలు..

### - కలెక్టర్ టీఎస్ చేతన్..

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ప్రజల ప్రేమ, అభిమానాలు మరువలేనివని,జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తన పదవీకాలంలో ప్రజల సహకారం, ప్రజాప్రతినిధులు, అధికారుల మద్దతుతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లగలిగాన న్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధుర మాట్లాడుతూ కలెక్టర్ టీఎస్ చేతన్ వద్ద పనిచేయడం ద్వారా చాలా నేర్చుకున్నానని, ఆయన మరికొంత కాలం జిల్లాలో కొనసాగి ఉంటే బాగుండేదన్నారు. అభివృద్ధి పనులలో కలెక్టర్ అందించిన సహకారం మరువలేనిదని అభిప్రాయపడ్డారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

మిగతా 3లో

## ఉపాధి పనుల్లో అక్రమాలు ఎత్తి చూపారు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ ప్రజావేదికలో డీఆర్పీ లు క్షేత్రస్థాయి తనిఖీ ల్లో వెలుగు చూసిన అంశాలపై తయారు చేసిన నివేదికలను చదివి వినిపించారు. ఏడు రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించలేదని, పనులు చేపట్టక పోయినా బిల్లులు చేశారని, కొలతల్లో అక్రమాలు జరిగాయని, పనులకు రాకపోయిన వారికి కూడా కూలీ బిల్లులు పడ్డాయని, గొర్రెల షెడ్, గోకులం షెడ్డు నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయని, బ్లాక్ ప్లాంటేషన్, మొక్కల పెంపకంలో రికార్డులకు, క్షేత్రస్థాయికి పొంతన లేదని, పండ్ల మొక్కలు, మునగ మొక్కల పెంపకంలోను విచ్చలవిడిగా అక్రమాలు జరిగాయని గ్రామాల వారిగా వివరించారు. ఇంత జరిగినా చివరకు రూ.47,680 లు రికవరీ, రూ.92,800 అపరాధ రుసుం వసూళ్లకు చర్యలు తీసుకోవడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొండను తవ్వి ఎలుక ను పట్టిన చందంగా ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ జేఈ మునిస్వామి, బదిలీపై శెట్టూరుకు వెళ్లిన ఈసీ భారతితో పాటు ఎస్ఆర్పీ నీలకంఠ, జిల్లా రీసోర్స్ పర్సన్ లు, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఏ తల్లి నిను కన్నదో ..
## మానవత్వం మరిచిన మాతృమూర్తి

### పట్టణంలో గ్యాస్ గోదాము సమీపంలో ఘటన



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఏ తల్లి కన్న బిడ్డ అభం శుభం ఎరగని శిశువుని ముళ్లపదల్లో వదిలేసి మానవత్వం మరిచిన కన్నతల్లి, ముళ్లపదల్లో చిన్నారి అరుపులతో చిన్నారిని చూసి కన్నీరు మున్నీరైన స్థానికులు, ప్రపంచానికి పరిచయం చేయవలసిన కన్నతల్లి, ముళ్లపదల్లో తన 9 నెలల నవమాసాలు మోసి రక్తం పంచుకుని పుట్టిన బిడ్డను, అనాధగా వదిలేసిన తల్లి ఎవరో అంటూ స్థానికులు చిన్నారిని చూసి కన్నీరు మున్నేరుతో మానవత్వం చాటుకుంటూ, సమాచారం అధికారులకు చేరవేశారు. పట్టణంలో గ్యాస్ గోడౌన్ వెనకాల శుక్రవారం గుర్తు తెలియని ఓ నవజాత అడ శిశువును ముళ్లపొదల్లో వదిలి వెళ్లిన అమానవీయ ఘటన పట్టణంలో జరిగింది. ముళ్ల పొదల్లో పసికందు ఏడుపులు వినిపించడంతో అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి అక్కడికి చేరుకున్నారు. స్థానికులు వెంటనే ఐసిడిఎస్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మానవత్వం లేని తల్లి ఈ ఘటనకు పాల్పడిందోనని ప్రజలు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సిబ్బంది వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఆత్మీయ సన్మానం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గొల్లల దొడ్డి



ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పాళ్యము రాధా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా సెప్టెంబర్ 5వ తేదీన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం నాడు జిల్లా కేంద్రంలో అవార్డును జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు చేతుల మీద అందుకోవడం జరిగింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు రావడంతో శుక్రవారం నరసాపురం గొల్లలదొడ్డి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు యు శ్రీనివాసులు, ఆవులన్న హెచ్ఎం శ్యాంసుందర్, పిఎస్ హెచ్ఎం వరలక్ష్మి, రామస్వామి, సురేష్, మారుతి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు రాధాకు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు వారు పనిచేసే పాఠశాలకు విద్యాభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, ఆ కృషి ఫలితమే ఉత్తమ ఉపాధ్యాయురాలు రావడానికి కారణమైందన్నారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ.. అవార్డు రావడంతో తమ బాధ్యతలను మరింత పెంచిందని అలాగే పిల్లలు యొక్క అభివృద్ధికి భవిష్యత్తు లో మరింతకృషిచేస్తానని పాఠశాలఅభివృద్ధిలోతోడ్పాటుఅందిస్తానని తెలియజేశారు.

### డాగురె ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 19న హైదరాబాదులో జరగబో




యే ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను జయప్రదం చేయాలని కోరుతూ అనంతపురం డాగురె ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం కార్యాలయంలో అధ్యక్షులు మోహన్ రెడ్డి వారి కార్యవర్గ సభ్యులు పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు అచ్యుత, వీర గోవింద్, జయచంద్ర, హర్ష, సోనీ స్టూడియో జిలాన్, బాబా రఫీ ల్యాబ్ ఓనర్స్, ఫోటోగ్రాఫర్ల అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్డీటి సేవల నిలుపుదలపై
## అనంతలో పెల్లుబికిన ఆగ్రహం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రజలందరూ వేల సంఖ్యలో కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించా రు. అప్పటికే కలెక్టరేట్ వద్ద బందోబస్తున్న పోలీసులు కూడా బ్యారికేడ్లను అడ్డుపెట్టడంతో.. వాటిని ఆందోళనకారులు తోసుకెళ్లి.. కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతంగా మారింది. పోలీసు లు సంఖ్య తక్కువగా ఉండటంతో ఆందోళనకారులు బ్యారికేడ్లను తోసేసి..కలెక్టరేట్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులే జోక్యం చేసుకుని డిఆర్వో వస్తున్నాడని.. శాంతించాలని.. చెప్పగా ఆందోళనకారులు అక్కడే ప్రధాన రహదారిపై బైఠాయించారు. దాదాపు రెండు గంటల పాటు బైఠాయింపు కొనసాగడంతో వాహనాలు రాకపోలకు తీవ్ర అంతారాయం ఏర్పడి ట్రాఫిక్ స్తింభించింది. చివరకు డిఆర్వో మలోలా ఆందోళన కారుల వద్దకు వచ్చి.... ఆర్డీటి సేవలు జిల్లా కొనసాగేలా ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేయడంతో మహాధర్నా విరమించారు.

**కష్టాల్లోనూ... పేదరికంలోనూ అండగా నిలిచిన ఆర్డీటిని ప్రాణత్యాగాలతోనైనా నిలుపుకుంటాం**

– జిల్లా దళిత సంఘాల నాయకులు, ఆర్డీటి ద్వారా సేవలు పొందిన ప్రజలు 30 ఏళ్లుగా మా కష్టాల్లోనూ.. పేదరికంలోనూ..మా పిల్లల భవిష్యత్తుకు తోడు..నీడగా ఉండి..సేవలందించిన ఆర్డీటికి విదేశీ నిధులు రాకుండా( ఎఫ్‌సీఆర్ఏ) నిలుపేదలచేసే హక్కు ప్రభుత్వాలకు.. పార్టీలకు ఎవరూ ఇచ్చారని దళిత సంఘాల నాయకులు, ఆర్డీటి ద్వారా సేవలు పొందిన ప్రజలు హెచ్చరించారు. ఆర్డీటి మా ఆకలి తీర్చింది.. గుడిసెల్లో ఉన్న మాకు పక్కా



గృహాలు నిర్మించింది.. చదివించుకోలేని మా పిల్లలకు బడులు కట్టించి ఉచితంగా విద్యను అందించింది... ఆనారోగ్యాలొస్తే.. ఆర్డీటి ఆస్పత్రిల్లో ఉచితంగా వైద్యం అందించింది.... చదువులో రాణిస్తూ... పేదరికం ఉన్నత చదవులు చదవలేని పేద పిల్లలకు ఆర్డీటి సెట్ ద్వారా లక్షల రూపాయిలు సహాయం అందించి.. ఉన్నత చదువులు..చదివించింది... పొదుపు సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత నిచ్చింది.... రైతులకు ఉచితంగా నవధ్యానాలను పంపిణి చేసింది.. ఆర్డీటి సంస్థలో వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశం కల్పించింది... ఇన్ని సేవలను అందించిన ఆర్డీటి లేకపోతే.. మాకు మా బతుకులు అవసరం లేదని.. అవసరమైతే ఆర్డీటి కోసం ప్రాణాత్యాగాలకైనా వెనుకాడమని హెచ్చరించారు. ఆర్డీటి సేవలు ఉమ్మడి అనంతపురము జిల్లాలో యథావిధిగా కొనసాగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని... లేకుంటే నేపాల్ తరహాలో ప్రజల ఆగ్రహం, విధ్వంసాలకు దారి తీస్తే అందుకు ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాయకులు హెచ్చరించారు. ఈ మహాధర్నాలో దళిత సంఘాల నాయకులు కేపీ నారాయణస్వామి, కుంటిమద్ది ఓబిలేసు, చిన్నపెద్దన్న, మద్దలచెరువు మల్లి, మనవల ఆంజినేయులు, చెన్నకేశవులు, సామ్రాట్ మధు, చిన్న ఆంజినేయులు, మధుప్రసాద్, ఆకులేడు ఓబులేసు, సాకే రమేష్, శ్రీనాథ్‌బాబు, వీసీకె రమేష్, రాచేపల్లి రామాంజి, బంగి ఓబుళపతి,మన్నల పెద్దిరిరాజు, ఫక్కీరప్పతో పాటు పెద్ద సంఖ్యలో దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు,గ్రామీణ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదులో
## నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవ్

### ఏడిఏఎస్ సత్యనారాయణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే కొందరు వ్యవసాయ సిబ్బంది ఈ పంట నమోదులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ చాలా వెనుకబడి ఉన్నారని, నిర్దేశిత సమయానికి వంద శాతం ఈ పంట నమోదు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని ఏ డి ఏ ఎస్ సత్యనారాయణ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రేణుమాకులపల్లి, రాయంపల్లి గ్రామ పొలాల్లో జరిగే ఈ పంట నమోదును ఏ డి ఏ ఎస్ సత్యనారాయణ ఏవో రామకృష్ణుడు తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత రేణుమాకులపల్లిలో జరుగుతున్న ఈ పంట నమోదును పరిశీలించి, మండలంలో మిగతా సిబ్బందితో పోల్చితే ఈ పంట నమోదులో వెనకబడి ఉన్నారని సిబ్బందిని మందలించారు. వ్యవసాయ సిబ్బందికి తాఖీదు అందజేసి, శని, ఆదివారాల్లో కూడా పంటల నమోదు కొనసాగించాలని, సక్రమంగా విధులు నిర్వర్తించి లక్ష్యానికి చేరువ కావాలని సూచించారు. తదుపరి రాయంపల్లి లో నిర్వహించే ఈ పంట నమోదును తనిఖీ చేశారు. పంటల వివరాల నమోదులో వేగం పెంచాలని , ఈ నెల 30లోపు ఈ పంట నమోదు పూర్తి చేయాలని, లేదంటే చర్యలు తప్పవని గుర్తు చేశారు. అనంతరం ఏడిఏ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు వాట్సప్ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రం సిబ్బంది తమ నిర్దేశిత పంటల నమోదును వంద శాతం పూర్తి చేయాల్సిందేనని, లేదంటే అలాంటి వారిపై చర్యల నిమిత్తం ఉన్నత అధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించారు.

## ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలని...
## మహా ధర్నాకు పిలుపు



కంబదూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హరిగోపాల్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగే సోమవారం 15వ తేదీ ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు కదిలి రావాలని కంబదూరు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర మండల అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మండలంలో 42 గ్రామాలు ఉన్నాయి, ఆర్డిటి మన కోసం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్డిటి సంస్థ మనకు విద్యాపరంగా ఆరోగ్యపరంగా ఎంతో సహకరించిందని మండల అధ్యక్షుడు వెంకటేశులు ప్రజలకు తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు మన మండలం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మండల అధ్యక్షుడు ఓబుగానపల్లి వెంకటేశులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు దుబ్బల శ్రీరాములు, కుందుర్పి ఇంచార్జ్ సురేష్, అండేపల్లి నాగన్న, కంబదూరు కక్క నగేష్, పంచాయతీ స్వీపర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు
## అందజేసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదప్రజలు అర్హులైన వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 38,72,876 రూపాయల సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మేన్ దండు శ్రీనివాసులు, ఆయకట్టు ఛైర్మేన్ బోయసత్యనారాయణ, శివ, వినోద్,లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## నక్కలపల్లి గ్రామ సమీపంలో
## ఆర్టీసీ బస్సు బోల్తా... ముగ్గురికి గాయాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామ సమీపంలో శుక్రవారంఆర్టిసి బస్సు బోల్తా పడి ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన బెలుగుప్ప మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు మరియు ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం నుండి గుండ్లపల్లి మీదుగా నక్కలపల్లి, బెలుగుప్ప గ్రామాల గుండా అనంతపురంకు బస్సు ప్రతిరోజు వస్తుంది. శుక్రవారం యధావిధిగా నక్కలపల్లి మీదుగా బెలుగుప్పకు వస్తున్న బస్సు ఉన్నపలంగా స్టీరింగ్ పనిచేయకపోవడంతో పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో కండక్టర్ రమేష్ తో పాటు నక్కలపల్లి గ్రామానికి చెందిన సుంకమ్మ అదేవిధంగా మరొక ప్రయాణికురాలు గాయపడటం జరిగింది. వీరిని మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు బస్సు డ్రైవర్ కమ్మరి అంజి, కండక్టర్ రమేష్ లు మాట్లాడుతూ తాము నిదానంగా బస్సును తీసుకొస్తున్నామని అయితే గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నల్ల రేగడి భూములైనందున బస్సు టైరు సైడుకు పీకడంతో, స్టీరింగ్ కూడా సరిగా పనిచేయకపోవడంతో బస్సు బోల్తా పడిందని వారు తెలిపారు. ఈ ప్రయాణ సమయంలో బస్సులు 15మంది దాకా ప్రయాణికులు ఉన్నారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మిగిలిన వారికి చిన్నపాటి గాయాలు అయినట్లు వారు తెలిపారు. బస్సు బోల్తా పడిన విషయం తెలిసిన వెంటనే నక్కలపల్లి, బెలుగుప్ప గ్రామానికి చెందిన గ్రామస్తులు వెళ్లి ప్రయాణికులను బోల్తా పడిన బస్సు నుండి బయటకు తీసుకుని రావడం జరిగింది. ఈ సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎస్సై శివ సిబ్బందితో వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.

# ఇదేమి విడ్డూరం..

## రైతులను మోసం చేసింది కాంట్రాక్టర్లా.. ఉద్యోగులా..?

### విద్యుత్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

### తమకు న్యాయం చేయాలని డిమాండ్



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** నగరంలోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం ఎదుట అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోని గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఉదయం పెద్ద సంఖ్యలో విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయానికి చేరుకొని తమ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. 2019బి 2020 సంవత్సరంలో అప్పటి లైన్మెన్ వెంకట, సుధీర్ అనే ఇద్దరి ఆదేశాల మేరకు కడపకు చెందిన కాంట్రాక్టర్లకు తాము వ్యవసాయ కులాలకు సంబంధించి ట్రాన్స్ఫార్మర్లను అందించేందుకు డబ్బులను ఫోన్పే ద్వారా చెల్లించామని వారు తెలిపారు. అయితే గత ఐదేళ్లుగా వ్యవహారాన్ని సాఫీగా నడిపిన విద్యుత్ శాఖ అధికారులు ప్రస్తుతం తమ ట్రాన్స్ఫార్మర్లు అనధికారికంగా అందించారని బిల్లులు చెల్లించకుండా ఇష్టానుసారంగా వాడుతున్నట్లు తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. తాము విద్యుత్ శాఖకు సంబంధించిన లైన్మెన్ ల ఆదేశాల మేరకే తాము డబ్బులు చెల్లించినామని కానీ ఇప్పుడు ఇలా దౌర్జన్యం చేయడం తమ పంటలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంటుందంటూ వారు ఆ వాపోతున్నారు. ఈ అంశంపై విద్యుత్ శాఖ అధికారులను అనేకసార్లు కోరిన వారు తమను ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారే తప్ప తమకు న్యాయం చేయడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశానికి సంబంధించి తమకు న్యాయం చేయకపోతే తాము జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటంక గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవినీతి తిమింగలం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ ఉద్యోగిపై ఇతర ఉద్యోగులకున్న భయమే ఆయనను అవినీతికి శ్రీమంతున్నీ చేసిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక అటెండర్ స్థాయి నుంచి యు డి సి స్థాయికి ఎలా ఎదిగారో. సామాన్య కుటుంబం నుంచి ఉద్యోగాన్ని సంపాదించుకున్న ఆ ఘనుడు ఇప్పుడు దాదాపు రూ.వేల కోట్లకు అక్రమార్జనకు ఎదగడం వెనుక ఎంతమందిని వేధించి అక్రమ సంపాదనకు ఒడిగట్టాడన్నది ఆ శాఖలో తెలియని వారు ఉండరంటే ఒట్టు.

**ఆ అవినీతి అనకొండ నెల సంపాదన రూ.50 లక్షల పై మాటే....**

స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆ ఉద్యోగి అవినీతిలో తిమింగలం కాదు.. కాదు.. అంతకుమించి అనేది ఆ శాఖలోని ఉద్యోగులు పిలుస్తుంటారన్నది జగమెరిగిన సత్యం. జిల్లాలోనీ ఆస?లో ఏ చిన్న పొరపాట్లు జరిగిన జరగకపోయినా ఆయన చెవిలో పడితే చాలు సాయంత్రానికల్లా ఆ ఉద్యోగి జేబు నింపాలిసిందే. కింది స్థాయి ఉద్యోగులపై ఎవరైనా ఆరోపణలు వస్తే జిల్లా స్థాయి అధికారిని క్షేత్రస్థాయిలో పర్యటించి విచారించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ మాత్రం కిందిస్థాయి సిబ్బందిపై ఆరోపణలు వస్తే వారిపై ఎవరు విచారణ చేపట్టాలో నిర్ణయించేది ఆ ఉద్యోగేనట. అలా జిల్లా నే శాసించే ఉద్యోగి ముందు సివిల్ సర్వెంట్ అయినా గ్రూప్ వన్ ఆఫీసర్ అయిన రబ్బర్ స్టాంపు గా మారి ఆయన చెప్పినట్లు ఊకొట్టాల్సిందే. అలా జిల్లాలోని ఆ శాఖకు సంబంధించి వందలాదిమంది సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తూ వ్యవస్థనే తమ గుప్పెట్లో పెట్టుకున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఆయన అవినీతి సామ్రాజ్యానికి నీరో చక్రవర్తిగా మారిపోయాడన్నది ఆ శాఖ వర్గాలే పేర్కొనడం చూస్తే ఇక్కడ ఉద్యోగులకు ఏ మాత్రం స్వాతంత్రం ఉందో చెప్పకనే తెలుస్తోంది. ఆ శాఖ లో ఆ అవినీతి ఉద్యోగి పేరు ఉచ్చరిస్తే చాలు భయభ్రాంతులకు గురై హడలెత్తిపోయే పరిస్థితి ఉందంటే వారు ఏ స్థాయిలో నరకం అనుభవిస్తున్నారు అన్నది చెప్పనవసరం లేదు. వీటిని అలుసుగా తీసుకున్న ఆ ఉద్యోగి చేయలేని పాపాలు లేవు. ఎవరి పైనైనా ఆ శాఖలో ఆరోపణలు వస్తే అప్పటికప్పుడే అమ్యమ్యాలు నిర్ణయిస్తాడు. అలా నిర్ణయించిన మేరకు ఎంత చిన్నపాటి ఉద్యోగి అయినా చివరికి పుస్తెలు అమ్మైనా సరే అడిగినంత సమర్పించుకొని ఉద్యోగాన్ని కాపాడుకోవాల్సిన దుస్థితి జిల్లాలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ లో నిత్యం మహిళా ఉద్యోగుల్లో నెలకొంటోంది. ఇలా ప్రతినెల టార్గెట్లు పెట్టి లేనిపోని ఆరోపణలు బూచిగా చూపిస్తూ ముక్కిపిండి వసూలు చేస్తున్నారన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ అవినీతి ఉద్యోగి సంపాదన నెలకు రూ. 50 లక్షల పై మాటేనన్నది ఆ శాఖ వర్గాలే పేర్కొంటూ ఉండడం విశేషం.

**ఏ ఉన్నతాధికారిని వచ్చిన సరే ఆయనకు సలాం కొట్టాల్సిందే....**

ఏ శాఖలోనైనా ఉన్నతాధికారినీ బదిలీపై వస్తే కింది స్థాయి ఉద్యోగులంతా మాకుమ్మడిగా బొకేలు ఇచ్చి ఆహ్వానిస్తుంటారు. ఆ శాఖలోని ఆ ఉద్యోగం మాత్రం వారితో పాటు కలిసిపోయి ఆహ్వానిస్తున్నట్టు నటిస్తాడు. అనంతరం ఉన్నతాధికారి వచ్చి సలాం కొట్టకపోతే ఆయన మూడో కన్ను తెరుస్తాడన్న విమర్శలు ఉన్నాయి. అలా తన మాట వినకుండా ఏ ఉన్నతాధికారిని అయినా అక్కడ పెత్తనం చలాయించాలనుకుంటే కుదరదు. ఆ అధికారినికి ఏదో ఒక కష్టాలు పెట్టి చివరికి ఆ అధికారినే తమ వైపుకు వచ్చి నీవు ఎలా చెబితే అలా నడుచుకునేకి సిద్ధం అనే స%శీ% కేతాలు ఇచ్చేంతవరకు ముప్పు తిప్పలు తప్పవు. అతని నుంచి ఏ ఒక్క ఫైలు కదలదు. ఏదో కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తూ పై స్థాయి అధికారుల ద్వారా చివాట్లు పెట్టిస్తాడు. పై స్థాయి అధికారులను సైతం తమ గుప్పెట్లో పెట్టుకున్న ఆ ఉద్యోగి ఎవరిని ఎలా తైతక్కలాడించాలో బాగా తెలుసు. అందుకే ఏ అధికారిని బదిలీపై వచ్చిన సరే మొదట ఆ ఉద్యోగి దర్శనం చేసుకోంది అక్కడ బాధ్యతలు చేపట్టే పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు.

**ఏ పార్టీ అధికారం వస్తే ఆ పార్టీకి జై కొడుతూ....**

ఈ ఉద్యోగి అసలు సిసలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడు. వైసీపీని సొంత ఆస్తిలో భావిస్తుంటాడు. వైయస్ ప్రభుత్వ హయాంలో ఒక వెలుగు వెలిగిన ఆయన ఆ ఐదు సంవత్సరాల వ్యవధిలోని కోట్లకు పడగలెత్తారు. ప్రభుత్వ మారితే ఆ ఉద్యోగి కి కష్టాలు తప్పవని అందరూ భావించారు. అయితే వాటన్నిటికీ చెక్కు పెడుతూ కూటమి ప్రభుత్వాన్ని సైతం గుప్పెట్లో పెట్టుకొని ప్రభుత్వాన్ని తైతక్కలాడిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో కూడా ఆ శాఖను శాసిస్తుండడంతో ఇదేమి రాజకీయమంటూ ముక్కున వేలేసుకుని పరిస్థితి సత్య సాయి జిల్లా ప్రజల్లో లేకపోలేదు. తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులతో చేతులు కలిపి తమ అక్రమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించేందుకు పావులు కలిపి సక్సెస్ అవుతున్నారు. గత ప్రభుత్వంలో ఆయన అరాచకాలకు విసిగి వేసారి పోయిన పలువురు ఉద్యోగులు ప్రభుత్వం మారడం ద్వారా అప్పుడైనా తమకు స్వాతంత్రం రాకపోదా ఆనుకున్న పలువురిలో నిరాశ నిస్పృహలతో విలవిలలాడుతున్నారు.

**లేదంటే శంకర గిరి మాన్యాలే....**

జిల్లాలోని శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన ఉద్యోగులు ఎవరైనా సరే ఆయన మాటకు కట్టుబడకపోయినా.... ఆయన చెప్పినట్లు వినకపోయినా... వారికి నిత్యం వేధింపులు తప్పవు. అందులో ఎంత స్థాయి అధికారులైన సరే ఆ ఉద్యోగి చెప్పినట్లు మసులుకోవాల్సిందే. లేదని ఎవరైనా విర్రవీగితే .... వారికి నిద్ర పట్టనివ్వడు.... దినదినం టెన్షన్తో ఉద్యోగ నిర్వహణ చేసుకోలేక వారు పడే బాధలు అన్నీ ఇన్నీ కావు. ఆ శాఖలో పనిచేసేది ఎక్కువ మహిళలే కనుక ఆయన ఏమి ఆశిస్తే వాటికి లొంగాల్సిందే. లేదంటే వారికి ముప్పు తిప్పల పెట్టి శంకరగిరి మాన్యాలు చూపిస్తాడు. ఎదిరించిన ఆ ఉద్యోగికి ఎవరి నుంచి సహాయ సహకారాలు ఉండవు. అందుకు కారణం ఆ అవినీతి ఉద్యోగి ని ఎదిరించే సాహసం చేయలేక మిన్నకుండి పోయే పరిస్థితి. ఆరు పదులకు చేరుకుంటున్న **ఆ ఉద్యోగి అవినీతి అక్రమాలు పాడు పనులపై వచ్చే సంచికలో మరిన్ని కథనాలు.**

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు శ్రీనివాసులకు వినతి



**డి. హీరేహళ్ మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు.. నిరసన వారంలో భాగంగా రెండవ రోజు డి.హీరేహాల్ మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద , నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలియజేసి తహసిల్దార్ ఎస్ శ్రీనివాసులకు .మెమొరాండం సమర్పించిన మండల హీరేహాల్ ఏపీటీఎఫ్ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ రెడ్డి ..మండల అధ్యక్షులు కె.ఎన్.పద్మశ్రీ.ప్రధానకార్యదర్శి బి.జాఫర్లు మాట్లాడు తూ.. ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి ఉన్న 4 డి.ఏ.లను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్,ను రద్దు చేసి ఓపి ఎస్ ని అమలు చేయాలని,అన్ని రకాల బకాయిలను చెల్లించాలని, విద్యార్థుల చదువులకు ఆటంకం..ఉపాధ్యాయులకు గుదిబండ ఆయిన అన్ని రకాల ఏపీ లను,అసెస్మెంట్ బుక్ లెట్లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, డిమాండ్ చేయడం జరిగింది..ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉపాధ్యాయ ,ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికైనా స్పందించి పరిష్కరించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేసా రు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వి.దేవరాజ్ నాయక్..సీనియర్ కార్యకర్తలు సురేష్,గోవర్ధన్, స్వామినాథ రెడ్డి జీ .తిప్పే స్వామి.జి. బసన్న ,శశిధర్ శ్రీనాథ్, చన్నీర్ స్వామి జె .శ్రీదేవి వి.లావణ్య ,సుబ్బలక్ష్మి, రాధిక సునీత వై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ జిల్లాకు ఎంతో మేలు చేసిన కలెక్టర్ టీఎస్ చేతన్కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల వరకు పనిచేసి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, మహేష్, ఇన్ఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి కన్నుమూత

### మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దిగ్భ్రాంతి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలోనే మరణించడం జరిగింది. ఆయన మరణము తోపుదుర్తి కుటుంబం తీవ్ర విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఆకస్మిక మృతి పట్ల రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చెందారు. శుక్రవారం మధ్యాహ్నం తోపుదుర్తి భాస్కర్ రెడ్డి పొలంలో పనులు చేయిస్తూ ఆకస్మికంగా కళ్ళు తిరిగి పడిపోవడంతో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలియజేశారు. సమాచారం అందుకున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్వయంగా బంధువులకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. చిన్నాన్న తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతి పట్ల తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సంతాపం తెలియజేశారు.

## బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అమర రామ్మోహన్ ను పరామర్శించిన టీడీపీ నాయకులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాల వెంకటాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అమర రామ్మోహన్ గత కొద్దిరోజుల క్రితం గుండెకు సంబంధించి, బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకొని బెంగళూరులోని, తన నివాసంలో విశ్రాంతి తీసుకొంటున్నారు. శుక్రవారం బెంగళూరుకు చేరుకుని రామ్మోహన్ ను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న బ్రహ్మసముద్రం, కుందుర్పి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు, జి ధనుంజయ, సంతే కొండాపురం సర్పంచ్ మల్లి, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరుస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వై నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో వై ప్రదీప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు మంత్రాలయం యువ నాయకులు వై ప్రదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కార్యాలయం నందు అనంతపురం జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో యువ నాయకులు ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు యువనాయకులు అనంతపురం జిల్లా మాజీ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, అనంతపురం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి వై ప్రదీప్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఢిల్లీ సమావేశానికి సర్పంచ్ మోనాలిసాకు ఆహ్వానం

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జలవనురుల శాఖ మంత్రి సి ఆర్ పాటిల్**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యే ఢిల్లీ స్థాయి సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానం అందినట్లు శుక్రవారం వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ ఢిల్లీ కేంద్రంగా జరిగే సర్పంచుల సమావేశానికి రావాలని తనకుబ్ పిలుపు వచ్చినట్లు వెల్లడించారు. స్వచ్ఛ సుజల్, నారీ బల్ మిత్ర,సుశాసిత్ సమృద్ధి, సురక్ష, స్వస్తి సంపన్న పంచాయితీల ప్రాతిపాదికన సర్పంచులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా 75 మంది సర్పంచులను మాత్రమే ఎంపిక చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్యం సమస్యలు, వాటిని ఏ విధంగా అధిగమించాలి అన్న అంశంపై సదస్సులో ప్రసంగం ఉంటుందని గుర్తు చేశారు. ఈ నెల 14న ఢిల్లీకి బయలుదేరి అక్కడ 15వ తేదీ జరిగే సమావేశానికి హాజరవుతానని, భారత ప్రభుత్వం తనకు ఆహ్వానం పంపినందుకు ఎంతో ఆనందంగా ఉందని, వారికి ధన్యవాదములు తెలుపుతున్నట్లు వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా తెలిపారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి : సిడిపిఓ పద్మావతి




కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థిని వ్యామోహానికి లోను కాకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కంబదూర్ సిడిపిఓ పద్మజ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా త్రిమూర్తి స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10 రోజులపాటు జరిగే అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారి నిర్మల అధ్యక్షతన బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూర్ సిడిపిఓ పద్మజ కుందుర్పి మండల విద్యాశాఖ అధికారులు శంకరన్న, తిప్పేస్వామి, ఏఎస్ఐ రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని వారి వయసుకు తగ్గట్టుగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. వారు మంచి ఆరోగ్యవంతులు గా ఉంటూ ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నత చదువు కోసం అనేక రకాల కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఎస్ఐ రమేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు తమను రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న పలు చట్టాల గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సూపర్వైజర్లు ఓబులమ్మ, హెల్త్ సూపర్వైజర్ హేమలత, కేజీబీవీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్.. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భీమేష్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ( ఏఐఎస్ఎ ) రాష్ట్ర నూతన సహాయ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర కమిటీకి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నుంచి అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తనకు అవకాశం దక్కడం గొప్ప విషయం అని సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడ కేంద్రంగా రాష్ట్రస్థాయి వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేస్తానని ఆయన తెలిపారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తానని రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమేష్ తెలిపారు.

## అమరావతి క్వాంటమ్ వ్యాలి హ్యాకథాన్ సత్తా చాటిన జేఎన్టీయూఏ విద్యార్థులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఆధ్వర్యంలో 2025 అమరావతి క్వాంటమ్ వాలి హ్యాకథాన్ సెమీ ఫైనల్ పోటీలలో జె.ఎన్.టి.యూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఈ సెమీఫైనల్ ఉత్సవాలలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. క్వాంటం కంప్యూటింగ్ అనేది కొత్తగా మొదలైన ఒక పరిశోధనాంశం అని, దీనిని విద్యార్థులంత సద్వినియోగం చేసుకొంటూ మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. జే ఎన్ టీ యూ ఏ అనంతపురం క్వాంటం టెక్నాలజీ కి సనబంధించి కోర్సులను సిలబస్ లో భాగానగా చేర్చడం తో పాటు, మైనర్ డిగ్రీ ని కుడా అందిస్తున్నారని, విద్యార్థులంత క్వాంటం టెక్నాలజీ పై అవగాహన పెంచుకొని భవిష్యత్ లో అవకాశాలను అందిపుచ్చుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపుమిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాంటం మెషిన్ ని 6000 కోట్లు నిధులతో స్థాపించారని, దీనికి అనుగుణంగా గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు 1000 కోట్ల ప్రారంభ నిధులతో అమరావతి క్వాంటం వ్యాలిని ప్రరంబించారని తెలిపారు. ఐబీఎం కంపెనీ 133 క్యూబిట్ క్వాంటం కంప్యుటను నిర్మించి, ప్రభుత్వ రంగ సంస్థలకు, యూని వర్సిటీ విద్యార్థులకు, అధ్యాపకులకు ఉచిత కంప్యూటింగ్ హౌర్స్ ను పరిశోధనా నిమిత్తం అందించడాని కై ముందుకు వచ్చిందని తెలిపారు. ఈ క్వాంటం టెక్నాలజీని విద్యార్థులందరికీ పరిచయం చేసే ఉద్దేశ్యంతో ఏపీ ఎస్ సి హెచ్



ఈ అమరావతి క్వాంటమ్ వాలి హ్యాకథాన్ -2025 ను మొదలు పెట్టారు. దీనిలో భాగంగా సమీ ఫైనల్ జేఎన్టీయూ అనంతపుములో నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల నుండి వివిధ డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల నుండి టాప్-2 జట్లు పాల్గొనడం జరిగినది. మొత్తం 19 జట్లు అని తెలిపారు.మొత్తం పది విభాగాలలో పోటీలు జరిగాయి గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి గా 10,000 రూపాయలు రెండవ బహుమతిగా 5,000 రూపాయలు, వాటితో పాటు రిజిస్ట్రార్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందించడం జరిగినది. ప్రతి జట్టు నుండి నైపునమున్న ప్రోగ్రామర్ ను ఎంచుకొని, వారికి ఐబీఎం క్వాంటం ల్యాబ్స్ నలో మరింత మెరుగైన శిక్షణ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ డి ఎఫ్ డి ఐ సి ఆచార్య సి. శోభాబిందు, కోఆర్డినేటర్స్ ఆచార్య కే. మాధవి, ఆచార్య ఆర్. రాజశేఖర్, ఆచార్య ఎ.పి. శివ కుమార్ పాల్గొన్నారు. ఏ పి ఎస్ సి హెచ్ ఈ అడ్వైజర్ గా డాక్టర్ రాజేంద్ర వ్యవరించారు. సీనియ ఆచార్యులు ఆచార్య ఎ. ఆనందరావు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, కంప్యూటర్ సైన్సు విభాగ ఆచార్యులు, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం గూగూడు గ్రామంలో రూ.15 లక్షల రూపాయల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల నీటి వాటర్ ప్లాంట్ ను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంటకు 2 వేల లీటర్ల నీటిని సరఫరా అవుతుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జల్ జీవన్ పథకం కింద ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఎంపీ నిధులు కేటాయించి, నీటి సమస్య పరిష్కారం చేసిన ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన నీటి కేంద్రాన్ని గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేయగా వాటి మరమ్మతులకు చర్యలు చేపట్టాలని, ఎంపీ నిధులు మంజూరు చేశామని ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన 7 లక్షల రూపాయల సీసీ రోడ్డును ఈ సందర్భంగా ప్రారంభించడం జరిగింది.అలాగే ప్రజల నుంచి వివిధ సమస్యల పై అర్జీలు స్వీకరించడం జరిగింది. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి వర్షం పడినప్పుడు నీరు కారుతోందని గ్రామస్తులు తెలపగా,త్వరలో ఈ సమస్యను పూర్తి పరిష్కరిస్తామని అలాగే నూతన అంగన్వాడి భవనానికి, కుళ్లాయి స్వామి దర్శనానికి వచ్చే ప్రజలకు నూతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని అధికారులను కోరడం జరిగింది.ఈ సందర్భంగా గూగూడు కుల్లాయి స్వామి వారిని, ఆంజనేయస్వామిని దర్శించుకోవడం జరిగింది.

## వైసిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెట్టికంటి ఆలయంలో ప్రత్యేక పూజలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు మంత్రాలయం యువ నాయకులు వై ప్రదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుంతకల్లు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటిల్ జయరాం రెడ్డి, గోవింద నాయక్, రమేష్ రెడ్డి, తిక్క స్వామి, వినోద్ కుమార్ రెడ్డి, వంశీ యాదవ్, నాగిరెడ్డి, నాగరాజు, పవన్, నాని, అశోక్, నరసప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొన్న యువ నాయకులు ప్రదీప్ రెడ్డికి కేక్ కటింగ్ అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కూటమి ఏడాది పాలనపై ప్రజావ్యతిరేకత

**బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీలో మున్సిపల్ చైర్పర్సన్**



రాయదుర్గం, మేజర్ న్యూస్: టీడీపీ కూటమి అధికారం చేపట్టిన ఏడాదిలోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని మున్సిపల్ చేర్పర్సన్ పొరాళు శిల్ప అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో శుక్రవారం" బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వైఫల్యాలను , ప్రజలకు చేసిన మోసాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తామన్న ఆడబిడ్డ నిధిపై తొలిసంతకం అయితే చేశారు గాని, అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. అలాగే నిరుద్యోగ యువతీ, యువకులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి పథకం ఎందుకు అమలు చేయలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్ పేరుతో 145 పైగా హామీలిచ్చి అరకొర పథకాలు, పాక్షికంగా అమలు చేసి, గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వాన్ని నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళు శివ, పార్టీ సీనియర్ నాయకులు వరికూటి అంపారెడ్డి, రఘురాం, కౌన్సిలర్లు లావణ్య, శారద, పొరాళు గోవిందరాజులు, కో ఆప్షన్ సభ్యులు నజీర్, నాయకులు అజయ్ తిమ్మరాజు, నిజాముద్దీన్, గోల్డ్ ఇస్మాయిల్, చందన రామాంజినేయులు, జలంధర్ రెడ్డి, బషీర్ అహమ్మద్, బోర్వెల్ చంద్ర, రాయంపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై మురుగు ప్రవాహం.. పట్టించుకోని పంచాయతీ సిబ్బంది




గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలోని గోన బావి గ్రామంలో స్థానిక బిసి కాలనీ నుంచి వరకు డ్రైనేజీ కాలువ పూర్తిగా పాడైపో యింది. మురుగు నీరు, చెత్తా చెదారం ముళ్ల పొదలు ఏర్పడ్డాయి. దీనితో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. మురుగునీరు ప్రవాహం కారణంగా దోమల వ్యాప్తి చెందుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. దోమ కాటు వలన మలేరియా, డెంగు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నా యని పేర్కొంటున్నారు. కాలువలకు మరమ్మతులు చేపట్టాలని పంచా యతి అధికారులకు చెప్పిన ఫలితం లేకపోయిందని, కనీసం కాలువలను శుభ్రపరిచే కార్మికులు కూడా పట్టించుకోవడంలేదని మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి దాపురించడం సిగ్గుచేటు ప్రజలు పేర్కొం టున్నారు. పంచాయతీ అధికారులు మురుగు రోడ్డుపై ప్రవర్తిస్తున్న చూసి చూడనట్లు వెళ్ళిపోతున్నారని, ఇప్పటికైనా వారు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి విచారణ కోరగా నేను ఇంచార్జ్ నేను ఏం చేయలేను అంటూ సమాధానం ఇచ్చారు. దీనికి సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



పుట్టపర్తి. మేజర్ న్యూస్:వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సలు చేయించుకున్న బాధితులకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 24 మంది బాధితులకు 24.12 లక్షల రూపాయల చెక్కులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ వివిధ కారణాలతో జబ్బు సోకిన మనిషి ఆ జబ్బు నయం చేసుకోవడానికి లక్షలాది రూపాయలు ఆసుపత్రికి వెచ్చించి ఆర్థికంగా చితికిపోతున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం కొంత ఆర్థిక సహాయాన్ని అలాంటి పేదలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 112 మంది పేదలకు 1.27 లక్షలు ఆర్థిక సహాయాన్ని చెక్కుల ద్వారా అందజేయడం జరిగిందన్నారు.

## ఎస్వీ కళాశాలలో జాతీయస్థాయి కాన్ఫరెన్స్ కరపత్రాలు ఆవిష్కరణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని ఎస్వి, డిగ్రీ, పి.జి. కళాశాల లో అక్టోబర్ 15న జరగబోయే జాతీయ స్థాయి వన్ డే కాన్ఫరెన్స్ "ఇన్నోవేషన్ ఫ్రంట్ రీస్ 2025" కు సంబంధించిన కరపత్రాలను కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, వి ద్యార్థులు ఈ సదస్సులో పాల్గొని సాంకేతిక విజ్ఞానం, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్, కెమిస్ట్రీ రంగాలలో జరుగుతున్న తాజా పరిణామాలను పంచుకోవచ్చని తెలి పారు. కళాశాల ప్రిన్సి పాల్ డా. ఎన్ఏవి ప్రసాద్ మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా విద్యార్థు లు, పరిశోధకులు, అధ్యాపకులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, పరిశోధన ఫలితాలను వినిమయం చేసుకోవడానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ శ్రీనాథ్, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.రిజ్వానా బేగం, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## జిల్లాకు 1130 మెట్రిక్ టన్నుల ఇఫ్కో యూరియా

### - పరిశీలించిన ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఇఫ్కో కంపెనీకి చెందిన 1130 మెట్రిక్ టన్నుల యూరియా శుక్రవారం జిల్లాకు చేరుకున్నట్లు ఏడీ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. నగర శివారులోని రైల్వే వేగన్ల ద్వారా రేక్ పాయింట్ కు చేరిన యూరియాను ఆయన పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ జిల్లాకు వచ్చిన 1130 మెట్రిక్ టన్నుల ఇఫ్కో యూరియాలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ కు 580మెట్రిక్ టన్నులు, 220 మెట్రిక్ టన్నులు సొసైటీ లకు, 330మెట్రిక్ టన్నులు ప్రైవేటు డీలర్లకు పంపిణీ చేయనున్నట్లు ఏడీఏ తెలిపారు.

## నర్సుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### - రాష్ట్ర నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు రాధమ్మ



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నర్సులు పడుతున్న సమస్యలను పరిష్కరిం చేందుకు రాష్ట్ర నర్సింగ్ అసోసియేషన్ ప్రత్యేక చొరవతో ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు రాధమ్మ తెలిపారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ధన్వంతరిహాలులో ప్రత్యేకంగా జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆయా నర్సుల ద్వారా తెలుసుకున్నామని వాటిని రాష్ట్ర కమిటీ పరిష్కరించేందుకు పెద్ద ఎత్తున చొరవ చూపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఆర్ పి పద్మ, కార్యదర్శి లతా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నృత్య పోటీలకు శ్రీ శేఖర్ అకాడమీ విద్యార్థిని ఎంపిక



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం లోని ( డైట్ )జిల్లా విద్యా శిక్షణా సంస్థ లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ (2025-26)లో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ముగ్గురిని రాష్ట్ర స్థాయి కి ఎంపిక చేయడం జరిగింది. అయితే హిందూపురంలోని శ్రీ శేఖర్ అకాడమీ కి చెందిన 10 వ తరగతి విద్యార్థిని కే.అంజన ప్రియ తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అవడం తో శ్రీ శేఖర్ అకాడమీ కరెస్పాండెంట్ చంద్ర శేఖర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

### - క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చిన్నారులు, బాలింతలు, గర్భవతులకు పౌష్టికాహార పంపిణీ, వైద్యసాయం, సంరక్షణ వంటి సేవలందిస్తున్న అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి, సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా కూటమి ప్రభుత్వం మినీ అంగన్వాడీ కేంద్రాల స్థాయిని పెంచుతూ మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేసి తన నిబద్ధతను చాటుకుందని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. ఎన్నికల సమయంలో కూటమి పక్షాలు ఇచ్చిన హామీల మేరకు మినీ అంగ న్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్డేట్ చేస్తూ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడంతో మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అరకొర వేతనాలు, సౌకర్యాలతో చిన్నారులు, బాలికలు, బాలింతలు, గర్భవతులకు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు పౌష్టికాహారం, వైద్య సాయం, చిన్నారులకు ప్రీస్కూల్ సేవలు అందిస్తున్న అంగ న్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 60 మెయిన్ కేంద్రాలు, 44 మినీ కేంద్రాలు సేవలంది స్తుండగా అందులో 36 మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్ గ్రేట్ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంగన్వాడీ కేంద్రాల ద్వారా మరిన్ని సేవలు పొందడానికి అవకాశం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణ స్వామి, చంద్ర, రాధమ్మ, అంగన్వాడి మండల ప్రధాన కార్యదర్శి రజియా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం.. కేసు నమోదు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని శివాలయం వీధికి చెందిన రవి నాయక్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. తన అక్క కూతురు చిన్నప్పటి నుండి వారి ఇంట్లోనే ఉంటుందని శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో వారి అమ్మ వంట పని చేసుకుంటుండగా, ఇంట్లో ఉన్న చెత్త బయట పడేసి వస్తా నని చెప్పి వెళ్లిందని తిరిగి రాలేదన్నారు. ఈ విషయంలో చుట్టు పక్కల వెదిగిన ప్రయోజనం లేకపో వడంతో ఆమె గురించి విచారించగా ఆమె కదిరి రూరల్ మండలం దిగువపల్లి గ్రామానికి చెందిన మహేష్ నాయుడు అనే వ్యక్తి చనువుగా ఉంటాడని, ఆ వ్యక్తి మీద తమకు అనుమానం ఉందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## మాతే రొప్పంలో కార్డెన్ సెర్చ్



మడకశిర మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని మా ఓలే రొప్పం గ్రామం లో శుక్రవారం పట్టణ సీఐ నగేష్ బాబు తన సిబ్బందితో కలిసి గ్రామం లో అనుమానితుల ఇళ్ల వద్ద అక్రమ కర్ణాటక మద్యం ఇతరత్రా అసాంఘిక కార్యక లాపాలపై సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సి నగేష్ బాబు మాట్లాడుతూ, ప్రజలు మట్కా, జూదం, కర్ణాటక మద్యం అమ్మకాలు అదేవిధంగా మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని రైతు సేవ కేంద్రం లో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీ ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు విచ్చేసి ఆయ న చేతులు మీదుగా యూరియా ప్యాకెట్లను రైతన్నలకు అంద జేశారు. ఆయన మాట్లాడుతూ కూట మి ప్రభుత్వంలో రైతన్నలు సంతోషంగా ఉన్నారని, రైతన్నల అవసరాలను గుర్తించి యూరి యాను రైతన్నలకు అందజేస్తుందని, ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది గీతా, రైతన్నలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## చెడు వ్యసనాలపై ప్రజలకు అవగాహన ర్యాలీ

### - ప్రధానోపాధ్యాయులు శివ నాయక్



గుడిబండ, రూరల్ న్యూస్: మండల పరిధిలోని జవనడుకు గ్రామం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు శివ నాయక్ ఆధ్వర్యంలో చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలు, మద్యం గుట్కా, పాన్ మసాలా వంటి చెడు వ్యసనాలకు ప్రజలు దూరంగా ఉండాలని విద్యార్థులతో కలిసి గ్రామం లో ఆయన ర్యాలీ నిర్వహించారు.మత్తు పదార్థాలకు ప్రజలు బానిసలు కావడంతో వారి జీవితాలను నాశనం అవడమే కాకుండా వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య విభాగ అధ్యక్షులుగా బిందునగర్ మారుతి రెడ్డి



పరిగి మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు, పెనుకొండ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ గారి సూచనతో పెనుకొండ నియోజకవర్గం నూతన వాణిజ్య విభాగ అధ్యక్షులుగా పరిగి మండలానికి చెందిన బిందు నగర్ మారుతి రెడ్డి ఎంపికయ్యారు. బిందునగర్ మారుతి రెడ్డిని పలువురు వైసీపీ నాయకులు అభినందించారు.

## బొలెరో-లారీ ఢీ : డ్రైవర్ మృతి

తనకల్లు మేజర్ న్యూస్: మండల పరిధిలోని మండ్లిపల్లి సమీపంలో శు క్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కదిరి వైపు వెళు తున్న బొలెరో వాహనం, ఎదురుగా మదనపల్లి వైపు వస్తున్న లారీని ఢీ కొంది. ఈ ప్రమాదంలో ముదిగుబ్బ మండలం దొరిగల్లు గ్రామానికి చెందిన బొలెరో డ్రైవర్ ఓం ప్రతాప్ (30) అక్క డికక్కడే మృతి చెందాడు. మరోవ్యక్తి ప్రసాద్ తీవ్రంగా గాయపడి వందే మాతరం టీం సహకారంతో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# క్రీడల్లో పోరాట స్ఫూర్తి.. జీవితంలో కూడా చూపించాలి

**క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయలకు అభినందనలు**

**బాల్ బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభోత్సవంలో పరిటాల శ్రీరామ్**

**రామాపురంలో అట్టహాసంగా**

**బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం**



**బత్తలపల్లి,మేజర్ న్యూస్:** క్రీడల్లో మీరు చూపించే పోరాట స్ఫూర్తి.. జీవితంలో ఎదురయ్యే సవాళ్ల విషయంలో కూడా చూపించాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. బత్తలపల్లి మండలం రామాపురం ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో అంతర్ జిల్లాల జూనియర్ బాల బాలికల 10వ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ పోటీలను పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర ప్రముఖులు ప్రారంభించారు. ముందుగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు అద్భుతంగా మార్చ్ ఫాస్ట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఇక్కడకొచ్చిన క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ చూస్తే.. వారికి దీనిపై ఎంత ఆసక్తి ఉందో అర్థమవుతోందన్నారు. క్రీడల్లో చూపించే పోరాట స్ఫూర్తి.. మీకు భవిష్యత్ లో ఎదురయ్యే సవాళ్లను కూడా ఎదుర్కొని విజయాలు సాధించాలన్నారు. చదువుల పోటీ ప్రపంచంలో మిమ్మల్ని క్రీడల వైపు వచ్చేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పీఈటీలు మిమ్మల్ని సొంత బిడ్డల్లా చూసుకుంటూ.. మీరు సాధించే విజయాలను వారి విజయంగా భావిస్తారన్నారు. మీకు వచ్చిన ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. మీరు ఏది చేయాలనుకున్నారో అది ఇప్పుడే చేయాలని.. ఆ తర్వాత భవిష్యత్ లో మీరు అది చేయలేకపోయామని బాధపడవద్దన్నారు. ఈ పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను శ్రీరామ్ అభినందించారు..

## డ్రైనేజి నిర్మాణం కోసం భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణం, 3వ వార్డ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలో రూ.30లక్షల వ్యయంతో 600 మీటర్ల పొడవుతో డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టానునారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని తెలిపారు. పెనుకొండ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మాజీ యంపిపి నిమ్మల విద్య, ధరణి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, నీడిమామిడి ఉత్తమరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, రామోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, ఉమర్ ఖాన్, గిరి, మనోహర్, బొబ్బిలి నాగరాజు, రామ్మోహన్, వేణు సోము, శ్రీనివాసులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంఘిక దురాచారాలపై బాల బాలికలకు అవగాహన సదస్సు



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకంలో భాగంగా సాంఘిక దూరచారాలపై బాల బాలికలకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సి డి పి ఓ శాంతలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడానికి ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, దీనిని విద్యార్థులు అందరూ వినియోగించుకొని బాగా చదువుకోవాలని, అమ్మాయిలు బాగా చావుకుంటున్నారనే బరోసా తమ తల్లిదండ్రులకు కలిగినప్పుడు వారు బాల్య వివాహాలు చేయరని తెలియజేశారు. బాలబాలికలు 1098 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంచి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారని, విద్యార్థులు అందరూ వినియోగించుకొని మంచి స్థాయికి రావాలని విద్యార్థులను కోరారు. ఈ సమావేశానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ఐ సి పి ఎస్ కౌన్సిలర్ మేఘన, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ శాంతమ్మ పాల్గొన్నారు.

# ప్రజా సేవలో సత్యకుమార్..అవినీతి అక్రమాల్లో కేతిరెడ్డి టాప్

**- కొనసాగుతున్న బిజెపి లోకి చేరికల పరంపర**

**- విశ్రాంత ఉపాధ్యాయుడు ఆయన అనుచర గణం బిజెపి లోకి చేరిక**

**- సాదరంగా ఆహ్వానించిన హరీష్ బాబు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** నిత్యం ప్రజాసేవ కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ పరితపిస్తుంటే అందుకు విరుద్ధంగా అవినీతి అక్రమాల్లో కేతిరెడ్డి టాప్ వన్ లో నిలుస్తున్నారని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు తనదైన శైలిలో కేతిరెడ్డి పై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలోని 25వ వార్డు పార్థసారథి నగర్%–%2కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు టి.ఎం. అశ్వర్థ నారాయణ, మేదర కుల నాయకులు, వారి మిత్రబృందం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ చేస్తున్న ప్రజా సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై శుక్రవారం బీజేపీలో చేరారు. వీరిని మంత్రి సత్య కుమార్ యాదవ్ తరపున నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు బీజేపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గానికి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని బిజెపిలోకి చేరడానికి ఎందరో ఆసక్తి చూపడం ఆనందకరమన్నారు. స్థానిక నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక ఉచిత బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం, సెప్టెంబర్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం, శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నియోజకవర్గ ప్రజలను ప్రధానంగా రైతులను నిండా అన్యాయం చేశారన్నారు.మేము నిరంతరం ప్రజా సేవకులం. ఎక్కడ అన్యాయం జరిగినా, దౌర్జన్యం జరిగినా, ప్రమాదం జరిగినా ఎటువంటి సమయాల్లోనైనా ప్రజల కోసం నిలబడుతున్నాం. కానీ కేతిరెడ్డి లాంటి నాయకులు ప్రజల డబ్బు దోచుకుని స్వార్థం కోసం వినియోగించుకున్నారు. సత్యకుమార్ యాదవ్ నాయకత్వం వల్లే ధర్మవరం ప్రజలకు నిజమైన ప్రజాసేవ అందుతోంది" అని హరీష్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర, శ్యామ్ రావు, మైనార్టీ నాయకులు నబి రసూల్, పోతుకుంట రాజు, శారదమ్మ, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## .గ్రామాల అభివృద్ధి పరిటాల సునీతమ్మ తోనే సాధ్యం

**పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** గ్రామాలు అభివృద్ధి చెందుతే దేశం అభివృద్ధి చెందినట్లు అని జాతి పిత మహాత్మాగాంధీ చెప్పినట్లుగా రామగిరి మండలం స్వచ్ఛత వైపు అడుగు లేస్తోంది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మ్మ చొంవతో పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. తాజాగా గత మూడు రోజుల నుంచి రామగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను జెసిపి ద్వారా శుభ్రం చేయించడం జరుగుతుంది. రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తాచెదారం కంప చెట్లను తొలగించడం ద్వారా రామగిరి స్వచ్ఛత వైపు అభివృద్ధి చెందుతోంది అని, చెత్తాచెదారం ఎక్కువగా ఉండడం వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొల్పి ప్రజలు అనేక వ్యాధులు బారిన పడే వారిని గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు తమమురు విన్నవించుకున్న పరిశుభ్రం చేయలేదని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఈ సందర్భంగా మండల ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండో రోజు కొనసాగిన ఉపాధ్యాయుల నిరసన

**తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి మెమొరాండం అందజేసిన ఉపాధ్యాయులు..**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అపరిష్కృత డిమాండ్ల సాధనలో రెండో రోజు నిరసన కార్యక్రమం కొనసాగింది. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారి డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శన చేస్తూ మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది కి డిమాండ్లతో కూడిన మెమొరాండం ను అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే. బలరాం, మండలాధ్యక్షులు కే. రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి ఏ. హరిప్రసాద్, జిల్లా కౌన్సిలర్ బాలయ్య, మురళీమోహన్ రెడ్డి, పి రవికుమార్, శేషు, రాఘవ, శ్రీనివాసులు, సునీత, మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ ప్యాదిండి నందు పని చేస్తున్న ఈ. చంద్రశేఖర్ జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యా యుని గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు స్కూలో చంద్ర శేఖర్ ని మండల విద్యాధికారులు సన్మానించడం జరిగింది.

## అండర్ బ్రిడ్జి కింద ఆగిన వర్షపు నీరు

**ప్రయాణికులు కు తప్పని తిప్పలు**



**చెన్నేకొత్తపల్లి : మేజర్ న్యూస్** మండలం గొల్లవాండ్ల పల్లి దగ్గర ఉన్నా రైల్వే రైల్వే అండర్ బ్రిడ్జ్ కింద వర్షం పడి రెండు రోజులు ఐన కూడా ఇంతవరకు వర్షపు నీటిని తొలగించలేదు .కొన్ని పల్లెలు వారు నిత్యం ధర్మవరం వాహనాలలో ప్రయాణం సాగిస్తూ ఉంటారుకు వర్షం వచ్చిన వెంటనే నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు మోటర్ ను ఏర్పాటు చేశారు గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి బ్రిడ్జ్ కింద వర్షపునీరు చేరి ఉండటంతో వాహనాలను చోదకులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోటారు పంపు తో వాటర్ ను తొలగిస్తే బాగుంటుంది అని ప్రజలు కోరు కొంటున్నారు.

## గాయపడ్డ టిడిపి నేతకు పరిటాల శ్రీరామ్ పరామర్శ

**చికిత్స పొందుతున్న మోపురి రెడ్డికి శ్రీరామ్ పరామర్శ 20వేలు ఆర్థిక సాయం**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్** సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు వెళ్లి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురైన టిడిపి నేతను ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామానికి చెందిన చిన్న మోపురి రెడ్డి బుధవారం జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు హాజరయ్యారు. సభ అనంతరం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై స్వల్పంగా గాయపడ్డారు. బాధి తున్ని చికిత్స నిమిత్తం ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం సాయంత్రం శ్రీరామ్ ఆర్డిటి ఆసుపత్రికి వెళ్లి మోపిర్ రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితునికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. శ్రీరామ్ వెంట తాడిమర్రి మండలానికి చెందిన నాయకులు కుచి రామోహన్, ముంటి మడుగు హర్ష వర్ధన్ , శ్రీ వాసవి స్కూల్ వినోద్ కుమార్ , అల్లే పక్కిరారెడ్డి , పెద్దకొట్ల పెద్ద పార్థ తదితరులు ఉన్నారు.

## పుట్టపర్తిలో ఉచిత మెగా కంటి చికిత్స శిబిరం ప్రారంభం



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం ప్రారంభమైంది. పట్టణంలోని గోకులం నందు కల శ్రీ సాయి ఆర్కేడ్ భవనం నందు అరవింద కృష్ణస్వామి, మొర్రెడ్డి శ్రీ రేఖ, ఆదిశేషారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఉచిత మెగా కంటి చికిత్స శిబిరాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, డిపిఎం అనురాధ, మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ భాను కిరణ్ తదితరులు ప్రారంభించారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 18 వరకు శస్త్ర చికిత్సలు జరుగుతాయని, కంటి శుక్లం లేదా పొర సమస్యలు ఉన్నవారికి ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించబడతాయని శంకర నేత్రాలయ -చెన్నై మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ఇన్చార్జి భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. అర్హులైన రోగులకు ఉచిత కంటి అద్దాలు మరియు మందులు కూడా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి రూరల్ ఎంపీపీ రమణారెడ్డి, మానవతా రక్తదాతల సంస్థ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, కేసాపురం సర్పంచ్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి స్వస్త నారి- స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వస్థ నారి శశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఈనెల 17న ప్రారంభిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజా బేగం పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 17న ఇండోర్ లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అదే రోజు మన రాష్ట్రంలోని విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఇతర మంత్రులచే కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఆరోగ్య -కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ రెండు వరకు దేశవ్యాప్తంగా సాగి ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ మందిరాలు, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య శిబిరాలతో పాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శిబిరాలలో వైద్య సేవలు పొందిన వారి వివరాలను ఆన్లైన్ ఎప్పటికప్పుడు నమోదు చేస్తామన్నారు.

## ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



కొత్తచెరువు, మేజర్ న్యూస్: కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శుక్రవారం మామిళ్ళకుంట క్రాస్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాకే వెంకటేష్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే వెంకటేష్ మాట్లాడుతూ 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వ్యాకాసం జిల్లా కమిటీ నాయకురాలు కురబ రమాదేవి, గౌరమ్మ, భాగ్యమ్మ, అనిత, మనమ్మ, తిరుపలమ్మ, నవ్య శ్రీ, సుకన్య పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్సిఆర్ఏను పునరుద్ధరించాలి

కదిరి టౌన్,మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఐదు దశాబ్దాలకు పైగా ఆర్డిటి సంస్థ పేదలకు సేవ చేస్తోందని, సంస్థకు సంబంధించి ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యువల్ చేయాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాం ప్రసాద్ నాయక్ కోరారు. సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయకపోవడం వల్ల సంస్థ నిధులు లేక పేదలకు సేవలు అందించలేక పోతోందని వాపోయారు. ఈ విషయమై ఈ నెల 16న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పేదలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప స్వామి శరణం స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న మిట్ట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి నల్లచెరువు మండలం గోరంట్ల పల్లి కి చెందిన అయ్యప్ప స్వామి భక్తుడు, నల్లచెరువు జడ్పీటీసీ భర్త బసిరెడ్డి విశ్వనాథ రెడ్డి 10,016 రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది. అలాగే అన్న దాన సత్రం కి 50 కుర్చీలు ఇస్తానని మాట ఇవ్వడం జరి గింది. ఈ సందర్భంగా బసిరెడ్డి విశ్వనాథ రెడ్డి కి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ దేవదేవుడు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



## పార్టీ బలోపేతానికి కృషి
### - వైయస్సార్సీపి విభాగం అధ్యక్షులు



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల వైయస్సా ర్సిపి కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి ని ఆయన స్వగృ హంలో నూతంగా ఎంపికైన వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు హైటెక్ రమణ నాయక్, వైఎస్సార్ టీ యూసీ అధ్యక్షులు పి. ఖాదర్ వలి, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు అక్బర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ బిఎస్ మగ్బూల్ అహమ్మద్ ఆదేశాలతో కదిరి నియోజకవర్గం వ్యాప్తంగా వైసీపీ బలోపేత్తానికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలకు, వైయస్సార్సిపి పార్టీ కుటుంబ సభ్యు లకు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వారికీ ఏ ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో వారికి అండగా తాము ముందుండి పోరాడుతామన్నారు. అనంతరం కన్వీనర్ రవికుమార్ రెడ్డి నూతన అధ్యక్షులను పూల మాలలు శాలువాతో సన్మానించారు. తమ ఎన్నికకు సహకరించిన కదిరి సమన్వయకర్త బీస్ మక్బూల్ అహ్మద్ కి, మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి కు నూతన అధ్యక్షుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలో వైస్ కన్వీనర్ రఫీ, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి, రమణా రెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు రాజు నాయక్, రమేష్ నాయక్, రామాంజులు నాయక్, హరీష్ నాయక్, ఆంజనేయులు నాయక్, సూర్యనారాయణ, కుమార్ నాయక్, మురళి నాయక్, వస్పత్ నాయక్, మహేంద్ర, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహానికి ఇస్లాంలో స్థానం లేదు - మత పెద్దలు




కదిరి మేజర్ న్యూస్: పట్టణంలోని అక్బరియా మసీదులో మత పెద్దల ద్వారా శుక్రవారం జస్ట్ రైట్స్ సంస్థ సహకారంతో సమత స్వచ్ఛంద సంస్థ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఇస్లాం మత పెద్దలు మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టి మన పిల్లలు ఆరోగ్యంగా, హుందా గా గౌరవంతో పెరిగేలా చేసుకోవడం మన బాధ్యత. ఇది అల్లాహ్ మనకు అప్పగించిన విధి. ఆ విధిని ఇస్లాం మతస్తులందరం పాటిద్దాం. ఒక అమ్మా యికి బాల్యంలో బలవంతంగా వివాహం చేయడం అన్యాయం, బాల్య వివాహానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబ డి మన కుమార్తెలకు గౌరవాన్ని కాపాడడం ద్వారా సున్నత్ ను పాటిద్దాం అని ప్రవక్త మహమ్మద్ తెలిపారు అని తెలియజేశారు. బాల్య వివాహాలను నిరోధించడం ద్వారా మనం కుటుంబాలు, సమాజాన్ని రక్షించగలుగుతాము. బాల్యవివాహాలను అరికట్టి పిల్లలను రక్షించడానికి కుల మతాలకు అతీతంగా అందరూ చేతులు కలుపుదాం. సమత స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి, జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సహకారంతో సమత స్వచ్ఛంద సంస్థ సత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాలలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే అత్యాచారాలను నివారించడానికి ప్రభుత్వ అధికారుల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా జస్ట్ రైట్స్ సంస్థ సెప్టెంబర్ 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టడానికి వివిధ మతాల మత పెద్దలతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వీడియో సందేశాలను తయారు చేయడం జరుగుతున్నదని, 12వ తేదీ ముస్లిం మత పెద్దలతో, 13వ తేదీ హిందూ మత పెద్దలతో, 14వ తేదీ క్రిస్టియన్ మత పెద్దలతో వీడియో సందేశం ఇప్పించడం జరుగుతుందని వివరించారు. భారతదేశ వ్యాప్తంగా వివిధ మత పెద్దలు పంచుకున్న ఈ వీడియో సందేశాల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మతాల వారిలో ప్రేరణ కలిగిం చి, అందరినీ ప్రభావితం చేసి బాల్య వివాహ వ్యతిరేక ప్రచారంలో అందరినీ భాగస్వాములను చేయాలన్న దే ఈ కార్యక్రమ ఉద్దేశం అని తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ : సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చెన్నైకు చెందిన శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ తెలిపారు. డి ఆర్ డి ఏ కార్యా లయం వెనుక భాగం లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ప్రారంభించారు. సందర్భంగా కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు జరగనున్న ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలి రోజునే పెద్ద ఎత్తున కంటి జబ్బులతో బాధపడుతున్న వారు వైద్య శిబిరానికి భారీగా తరలివచ్చారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం



హిందూపురం మేజర్ న్యూస్: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవ స్ఫూర్తితో పట్టణంలోని ఇందిరానగర్(18 వార్డ్) లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సాయి కృష్ణ అనే బాధితుడికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న18 వార్డ్ టిడిపి కౌన్సిలర్ సతీష్ కుమార్. ఈ సందర్భంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సాయి కృష్ణ సమస్యను తెలుసుకున్న కౌన్సిలర్ సతీష్ కుమార్ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితుడికి ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం ఇచ్చారు. కౌన్సిలర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహేంద్ర కుమార్, శివ ,నాగన్న పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి వసతి గదుల ఏర్పాటుకై విరాళం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం చీకిరేవులపల్లి గ్రామ పంచాయతీ గంగిరెడ్డిపల్లి కి చెందిన మద్దిమడుగు విమట్ అధిపతి భాస్కర్ రెడ్డి శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి వసతి గృహాలకు మొత్తం 7,50, 000 అతిథి గృహానికి విరాళం ప్రకటించారు. అందులో 2,50,000 విరాళం ఇచ్చారు. చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త.పొట్ట పురుషోత్తం రెడ్డి మాట్లాడు తూ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి కోసం కర్ణాటక ఆంధ్రప్రదేశ్ వివిధ రాష్ట్రాల నుంచి చౌడేశ్వరి దేవి అమ్మవారి శక్తి స్వరూప లేనందువలన చౌడేశ్వరి దేవి దర్శనం కోసం వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిత్యం పూజలతో నడిపిస్తున్న టువంటి పోట్ట పురుషోత్తం రెడ్డి చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధితోపాటు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమ్మ వారికి భక్తులు విరాళాల తో పాటు తన వంతు



సహాయ సహకారాలు అందిస్తూ, అమ్మవారి ఆల య దిన దినంగా అభివృద్ధి బాటలో ప్రయత్నిస్తూ ఇన్ని సంవత్సరాలుగా అమ్మవారి అభివృద్ధి చెంద లేదని తనను ధర్మకర్తగా ఎన్నుకున్నప్పటినుంచి ధర్మకర్తగా కాకుండా అమ్మవారి భక్తులు గా భావించి తన కర్తవ్యమన్నారు. దేవ స్థానాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ తనకు అమ్మవారు ఈ అదృష్టం కల్పించిందని పొట్ట పురుషోత్తం రెడ్డి తెలియజేశారు. భక్తాదులు ఇంకా విరాళాలు సమర్పించి అమ్మవారి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ధర్మ కర్త తెలియజేశారు.

# ప్రతి పేదవాడి ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం ఉంది

## – సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసాగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలో 41మందికి రూ.31.39లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరుకాగా రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలకు చెందిన మొత్తం 15మంది లబ్ధిదారులకు 10లక్షల 83వేల 364 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ వైద్యసేవల్ని మరింత



విస్తృతం చేసినట్టు చెప్పారు. అయితే దీనిని ప్రైవేటు పరం చేస్తున్నట్టు వైసీపీ నాయకులు విషప్రచారం చేస్తున్నట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం కంటే ఈ సేవల్ని మరింత మెరుగ్గా అందిస్తామన్నారు. కొంత మంది ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే 14నెలల కాలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించినట్టు చెప్పారు. ఈవిషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు.

# విద్యార్థుల మానసిక ఎదుగుదలలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## – ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు.. రోగాల బారిన పడకుండా... మానసిక, శారీరక ఎదుగుదలలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా ఒకేసారి 11 వ్యాయామ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావడంపై గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ఏపీ పిఈటి, ఎస్ఏ పిఏ సంఘం అధ్యక్షులు ఆర్ సి.అక్కులప్ప ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ,డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ,ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు జయరాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. పాఠశాల విద్యార్థులను శారీరకంగాను, మానసికం



గాను ఎంతో అభివృద్ధి చెంది.. రోగాల బారిన పడకుండా వ్యాయామ ఉపాధ్యాయులు దోహద పడుతున్నారని శ్రీనివాసులు కొనియాడారు. వారి కృషికి ఫలితంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయు లుగా 11 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం అభినందనీయం తెలిపారు. ప్రభుత్వం క్రీడల పై పెద్దపీట వేస్తోందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చించి పాఠశాలలకు అవసరమైన ప్రత్యేక క్రీడా సామాగ్రిని అందజేస్తామని తెలియజేశారు. డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందడంతో వారిపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు , సత్యనారాయణ, శివకేశవులు, సుగుణమ్మ, శకుంతల ,పార్వతి, నాగమణి, లింగమయ్య, సిరాజ్, కుమార్, వేణు వ్యాయామ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిగి బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు ప్రారంభం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో పరిగి బస్టాండ్ లో బిఓటి స్కీమ్ కింద కాంట్రాక్టర్ ఆయుబ్ సొంత నిధులతో నిర్మించిన పే అండ్ యూజ్ టాయిలెట్స్ (మరుగుదొడ్లు)ను మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పరిగి బస్టాండ్ మార్కెట్ కి ప్రజలు ఎన్నో పనులపైన, వ్యాపారాలపైన, ప్రయాణికులు వస్తు వెళ్తుంటారు. కనుక ప్రజలకు అనుకూలంగా పే అండ్ యూజ్ టాయిలెట్స్ ఉపయోగపడతాయని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఇర్షాద్ అహమ్మద్, టీడీపీ నాయకులు సుమో సీనా, దుర్గా నవీన్, డైమండ్ బాబా, అన్వర్, కాంట్రాక్టర్లు ఆయుబ్, తౌసిఫ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



# "పొగాకు వద్దు..ఆరోగ్యం ముద్దు" నినాదంతో విద్యార్థుల ర్యాలీ



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈరోజు ఒక భారీ ర్యాలీని నిర్వహించారు. "పొగాకు వద్దు, ఆరోగ్యం ముద్దు" అనే నినాదంతో సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, "పొగాకు తాగితే రోగమే", "ఆరోగ్యమే మహాభాగ్యం", "పొగాకు రహిత సమాజం – మనందరి లక్ష్యం" వంటి నినాదాలు మార్మోగాయి. ఈ ర్యాలీ సమాజంలో పొగాకు వాడకంపై అవగాహన పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# కిరికెరలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పల్లె బాట

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని కిరికెర పంచాయతీ లో శుక్రవారం అధికారులు, గ్రామ ప్రజల సమక్షంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పల్లె బాట కార్యక్రమం నిర్వహించారు. ప్రథమంగా గ్రామంలో ఉన్న పల్లు రకాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎక్కడ ఉన్నా, ఎంత బిజీగా ఉన్నా కూడా నియోజకవర్గము గురించి ఆలోచిస్తారని, ప్రజల సంక్షేమం కోసమే పాటుపడతారని పేర్కొన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ ద్వారా మీకు సంబంధిత అధికారులకు సమర్పిస్తే ఆ సమస్యను పది రోజుల్లో సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షులు హెచ్ ఎన్ రాము, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వతనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీలు అంజి, ప్రకాష్, ఆంజనేయులు, ముస్తఫా, రామగిరి సూరి, మూర్తి, గోపాల్, వార్డ్ మెంబెర్ నరేష్, జైరాం, సమర , తెలుగుదేశం పార్టీ, జనసేన , బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

**- ఏపీటీఎఫ్**




**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీపీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ధర్మవరం మండల మరియు పట్టణ శాఖల ఆధ్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నిరసన సెప్టెంబర్ 11 నుండి 17 వరకు వారం రోజుల పాటు భోజన విరామ సమయం లో నిరసన కార్యక్రమం నిర్వహించడానికి రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఇందులో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఏపీటీఎఫ్ నాయకులు తో కలిసి ధర్మవరం తాసిల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ బి కే ముత్యాలప్ప ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాలం పూర్తి అయినా ఉపాధ్యాయ, ఉద్యోగస్థులు సమస్యలు పరిష్కారం చేయక పోవడం దురదృష్టంకరం అన్నారు. ఈ క్రింది డిమాండ్ పరిష్కారం చేయాలి అన్నారు. 12 వ పిఆర్సి వెంటనే ప్రకటించి, ఐ ఆర్ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లు వెంటనే ప్రకటించాలనీ, సిపిఎస్ లో వెంటనే రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలి డిమాండ్ చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లు చెలించాలి. ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచి అసిస్టెంట్ బుక్స్ విధానం రద్దు చేయాలి వారు పేర్కొన్నారు. ధర్మవరం మండల పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయంచేస్తున్న ఉద్యోగస్తుల సమస్య లు పరిష్కారం చేయక పోవడం అన్యాయం అన్నారు. వెంటనే సమస్య లు పరిష్కారం చేయాలి ని లేకపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం ధర్మవరం తహసీల్దార్ గారికి సమస్య తో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, జెన్నే నాగప్ప, ఉమాపతి, పెద్దారెడ్డి శ్రీనివాసులు, వాసు శంకర్ నారాయణ, కృష్ణవేణి, కళావతి బషీర్ అహ్మద్, హేమంత్, అమనుల్లా, నాగరాజు,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్డిటి సేవలు కొనసాగించే వరకు పోరాటాలు చేస్తాం

**-ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి**



రాప్తాడు మేజర్ న్యూస్ :- పేద ప్రజలకు ఆర్డిటి సేవలు కొనసాగించే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు చేస్తాం అనిఆర్డీటీని పేద ప్రజలకు దూరం చేసే కుట్రలు సాగనివ్వమని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం ముందు ఆర్డీటీని కాపాడుకోవడానికి ఈనెల 15న జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సాకే హరి కరపత్రాలు విడుదల చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీటీ పేద ప్రజల కోసం చేసిన సేవలు ఉమ్మడి జిల్లా ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని నిస్వార్థంగా పేద ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం కృషి చేసిన ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం ఆపడం అన్యాయమన్నారు.కుల,మతాలకు అతీతంగా అనేక సేవలందించిన ఆర్డీటీపై నిందారోపణలు చేస్తూ అడ్డంకులు సృష్టించడం సరైనది కాదన్నారు.పేద ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి కల్పించడంలో అగ్రభాగాన ఆర్డీటీ నిలిచిందన్నారు. కరువు జిల్లాలో కల్పవృక్షంల అండగా నిలిచిన ఆర్డీటీ తరలిపోతే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.ఆర్డీటీ రక్షించుకోవడానికి ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక ఆధ్వర్యంలో ఈనెల 15న ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు తలపెట్టిన భారీ ర్యాలీని విజయవంతం చేయడానికి కుల,మత,రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి సేవ సమితి జిల్లా అధ్యక్షులు ధన ఆర్డీటి అఖిలపక్ష కమిటీ నాయకులు సుగమంచి శ్రీనివాసులు . నాగేంద్ర , లక్ష్మన్న, సాకే గోవర్ధన్, ప్రసాద్ కదిరిప్ప, నరసింహులు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల అపరిష్కృత

# సమస్యల పరిష్కారం కోసం ఏపిటిఎఫ్ నిరసన

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ రాష్ట్రసమితి పిలుపు మేరకు మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు మంజునాథ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు ఉపాధ్యాయులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రసమితి ఈ నెల 11 నుండి 17 వరకు నిరసనకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నేత బిసి తిమ్మప్ప, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 16నెలలు పూర్తి అయినా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయక పోవడం దురదృష్టంకరం అన్నారు. 12వ పీఆర్సీ వెంటనే ప్రకటించి, ఐఅర్, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలు ఇవ్వాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి, అన్ని పెండింగ్ బిల్లులు చెలించాలన్నారు. ఈహెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచి, అసిస్టెంట్ బుక్స్ విధానం రద్దు చేయాలి అన్నారు. తమ సమస్యలు పరిష్కారం చేయపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ ఓబులేష్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈరప్ప, రామప్ప, స్థానిక నాయకులు రవికుమార్, రాజగోపాల్, సూర్య నారాయణ, మల్లికార్జున, సురేష్, ఉపేంద్ర, నాగరాజు, లక్ష్మన్న, మైలారప్ప వెంకటరమణ, నింగప్ప, రవి కుమార్, బి ఎన్ నాగరాజు శ్రీనివాసులు, రాజా, సతీష్, మహేంద్ర, దేవేంద్ర, రామాంజినేయులు, మహిళా ఉపాధ్యాయులు సునీత, రమ్య తదితరులు పాల్గొన్నారు.



## మారెమ్మ గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్న నిమ్మల శ్రీధర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయం నందు ప్రత్యేక పూజలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అయన దేవస్థానం నందు పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారిని స్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వహించిన తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## ఘనంగా గోమాత పూజ



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణం లో టీచర్స్ కాలనీ నందు గోశాలలో శుక్రవారం గోమాత పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాలలోని గోవులకు పూజలు చేసి గడ్డిని అరటి పండ్లు కూరగాయలు టమోటాలు వివిధ రకాల ఆహార పండ్లను పలువురు భక్తులు అందజేశారు. అనంతరం గోశాల సుధాకర్ భక్తులందరికీ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వహకుల సభ్యులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం అప్పలకుంట గ్రామంలో ఓ మహిళ మరణించి ఉండడం గమనించిన స్థానికులు ఆ సమాచారాన్ని రూరల్ పోలీస్ స్టేషన్ వారికి చేరవేయగా వెంటనే ఏఎస్ఐ సురేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరణించిన మహిళ సమీప కుటుంబ సభ్యుల కొరకు గాలించగా ఫలితం లేక సామాజిక సేవా యువత యుగంధర్ మిత్ర బృందానికి తెలిపారు. వారి మిత్ర బృందం అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

**ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున**




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతన్నలకు పంటలకు సరిపడా యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఆరోపించారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో తాలూకా కార్యదర్శి నాగార్జున అధ్యక్షతన శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి, సహాయక కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. కూటమి ప్రభుత్వం కోతల ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. తల్లికి వందనం రూ.15 వేలు అంటూ చెప్పి ఒక్కొక్కరికి రూ.8 నుండి 13 వేల వరకు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులలో అధికారం చేపట్టిన రెండో ఏడాది రైతులకు పెట్టుబడి సాయం కేవలం రూ.5 వేలు ఇవ్వడం సమంజనమా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో మాత్రం కార్మికుల పనిదినాలు 8 గంటల నుండి 10 గంటలకు పెంచడం ఎవరి ప్రాపకం కోసమని నిలదీశారు. మహిళలకు రాత్రి డ్యూటీలు వేయకూడదన్న నిబంధనను తొలగించి, రాత్రి సమయాల్లో కూడా మహిళా కార్మికులకు నైట్ షిఫ్ట్ వేయడం దేశంలో ఎక్కడా లేదని , ఇది చంద్రబాబు కు మహిళల పై ఉన్న గౌరవం అని దెప్పి పొడిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అనుబంధసంఘాల నాయకులు కొట్రేష్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఇద్దరికి గాయాలు



కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండల కేంద్రం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. కొత్తచెరువు బుక్కపట్నం రహదారి లో గల శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం దాటిన తరువాత చెరువు కట్ట వద్ద కొత్తచెరువు నుంచి బుక్కపట్నం వైపు వెళుతున్న కారు సడన్ గా కుడివైపుకు లాగగా కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక వైపు వస్తున్న మోటార్ సైకిల్ కారు వెనుక వైపున ఢీకొనడంతో మోటార్ సైకిల్ రోడ్డు పక్కనకి పడిపోగా మోటార్ సైకిల్ లో ప్రయాణిస్తున్న బుక్కపట్నం మండలం బుచ్చయగారిపల్లి గ్రామానికి చెందిన బాబు, రమణప్ప, చరణ్, బాలప్ప కింద పడ్డారు. ఈ ప్రమాదంలో బాబుకి కాలు విరగగా చరణ్ కు చిన్నచిన్న రక్త గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు 108 వాహనంలో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సీతారాం ఏచూరి వర్ధంతి



ఓబులదేవరచెరువు,మేజర్ న్యూస్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు వివి రమణ ,మండల కన్వీనర్ కుల్లాయప్ప ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సిపిఎంలో 1974లో విద్యార్థి విభాగంలో చేరి, 78లో ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా సంస్థ కార్యదర్శి గా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. అనతి కాలంలోనే ఆయన సిపిఎంలో అనేక పదవులు చేపట్టి, సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన పార్టీ చేసిన సేవలు కొనియాడారు. అలాగే దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజ్యసభ సభ్యులుగా ఉంటూ ఎన్నో పోరాటాలు చేసి సమస్యల పరిష్కారానికి ఆయన కృషి అమోఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ కృష్ణ, సురేష్, తిరుపాల్, అంజి పాల్గొన్నారు.

## అనాథలకు నిత్యసురభి సహాయం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదంలో తండ్రి మృతిచెందగా.. తల్లి పిల్లలకు దూరం కావడంతో గణేనాయక్ కాలనీకి చెందిన ముగ్గురు చిన్నారులు తన నానమ్మతో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించి ట్రస్ట్ సభ్యులు డాక్టర్ జి.హరినాథ్ రెడ్డి ఎన్. బి. కె. ఆర్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నెల్లూరు చిన్నారుల కోసం 5000 రూపాయలు ఇచ్చారు. మా గురువులు డాక్టర్ బండి రమేష్ బాబు పీవీకేకే ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ మరియు వారి కుమార్తె శివాని, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5000 రూపాయలు మొత్తం 10 వేల రూపాయలు అందజేశారని నిర్మల మురళి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అసోసియేట్ ప్రొఫెసర్ జి.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సిరికల్చర్ ఆఫీస్ ఎదురుగా శుక్రవారం



కొడిగేనహళ్లి గ్రామానికి చెందిన నాగభూషణం (62) స్వగ్రామానికి వెళుతుండగా శునకం అడ్డు రావడంతోద్విచక్ర వాహనం అదుపుతప్పి అక్కడే పడిపోయాడు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రికి స్థానికులు అంబులెన్స్ లో తరలించారు. అప్పటికే మరణించాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

# హైవే రోడ్డులో గుంతలు.!

### – ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు



అగళి మేజర్ న్యూస్:అగళి మండలంలోని ఇరిగేపల్లి గ్రామ సమీపానగల జాతీయ రహదారి 544 ఈ లో అక్కడక్కడ మూడు చోట్ల మూడు గుంతలు ఏర్పడడంతో స్పీడుగా వెళ్లే వాహన చోదకులు పలు ఇబ్బందులు పడుతున్నారు. కోడికొండ నుండి సిరా నేషనల్ హైవే 4 వరకు జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ నిర్మించిన రెండు లైన్ల రోడ్డు మండలంలోని పి. బ్యాడిగెర గ్రామం వరకు పూర్తయింది. రోజు సిరా నుంచి హిందూపురం వరకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఇరిగేపల్లి,ఉల్లికేర గ్రామ సమీపాన మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. దీనికి తోడు గుంతలు ఏర్పడడంతో హైవేలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా అగళి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నాలుగు రోడ్లు కలిసే కూడలిలో నరసాంభూది మరియు అగలి వైపు వెళ్లే వాహనాలు, జాతీయ రహదారి కి అడ్డుగా రావడంతో జాతీయ రహదారిలో వేగంగా వచ్చే వాహనాలు ఢీ కొట్టి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇరిగేపల్లి గ్రామం నుండి ఉల్లేకెరా గ్రామం మధ్యలో ఎప్పుడు ప్రమాదం జరిగిన క్షతగాత్రులు ఎవరు ప్రాణాలతో బయటపడ లేదని అక్కడికక్కడే చనిపోతున్నారని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ హైవే రోడ్డు కూడా వంకర టింకరగా రోడ్డు నిర్మాణం ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుండడం విశేషం. రోడ్డు వేసే సమయంలో ఇక్కడ పనిచేసిన ఇంజనీర్లు రోడ్డుకు పోయిన పొలం రైతులతో డబ్బులకు కక్కుర్తి పడి హైవే రోడ్డును వంకర టింకరగా తీసుకెళ్లార ని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. సంవత్సర కాలంలో జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 15 మంది దాకా ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారి లో ఏర్పడిన గుంతలను పూడ్చాలని, ఈ ప్రాంతంలో వంకరటింకరగా ఉన్న రోడ్డును సక్రమంగా నిర్మాణం చేపట్టాలని, మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### మతోన్మాదం నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే

# సీతారాం ఏచూరికి నిజమైన నివాళి

### – ప్రథమ వర్ధంతి సభలలో సిపిఎం జిల్లా నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పాలనలో మతోన్మాదం నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, ప్రముఖ డాక్టర్ వీరభద్రయ్య పేర్కొన్నారు. సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను శుక్రవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి సభను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప, ప్రముఖ డాక్టర్ వీరభద్రయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరికి నివాళి అర్పించడం అంటే భారతదేశంలో ప్రజాస్వామ్యంతో పాటు, విదేశాంగ విధానం, లౌకికవాదం, ఫెడరలిజం కు మతోన్మాదం నుండి వస్తున్న ప్రమాదాన్ని ఎదుర్కోవడమే నిజమైన నివాళి అని తెలిపారు. బిజెపి ఫాసిస్ట్, మతోన్మాద ధోరణి నుండి ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సి ఉందని కోరారు. దేశంలో సోషలిజం ఎన్ని ఒడ్డు దుడుకులు ఎదుర్కొంటున్న సీతారాం ఏచూరి మార్చిస్టు భావజాలాన్ని ముందుకు తీసుకుపో యారని కొనియాడారు. సీతారాం ఏచూరి మరణించారనే విషయాన్ని ఇప్పటికే నమ్మలేకపోతున్నామని భారత రాజకీయాల్లో పెను మార్పులు వస్తున్న ప్రస్తుత సమయంలో అభ్యుదయ, లౌకిక, ప్రజాస్వామ్య శక్తుల పాత్రను ముందుకు తీసుకెళ్లడంలో ఏచూరి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఆయనకు నివాళి అర్పించడం అంటే ప్రస్తుత పరిస్థితులను గుర్తు చేసుకుని భవిష్యత్తును నిర్దేశించుకోవడం అన్నారు. సోషలిజం వెనక్కు వెళ్లదని ఏచూరి ఎప్పుడు చెప్పేవారున్నారు. ఈ వర్ధంతి సభలను మల్లు స్వరాజ్యం కాలనీ, సీతారాం ఏచూరి కాలనీ, శ్రీ నగర్, మున్సిపాలిటీ ఐదు సర్కిల్స్ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్, ఆర్వి నాయుడు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ముర్తుజ, ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ లక్ష్మీ నరసమ్మ , ఎర్రిస్వామి రాజు, ఎన్టీఆర్ సీన పండ్లతోటల రైతు సంఘం నాయకులు శివారెడ్డి, బి హెచ్ రాయుడు, సంజీవరెడ్డి ఆటో యూనియన్ నాయకులు ఆజాం, రామాంజనేయులు ,నాగరాజు ,జ్యోతి, కవిత పాల్గొన్నారు.

## ఆర్డిటి పరిరక్షణ కోసం 15న కలెక్టరేట్ ఎదుట మహా ధర్నాకు తరలిరండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని... ఈనెల 15న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన మహాధర్నాకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ,పేద ప్రజలు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, జిల్లా ఎస్ఎస్సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్ దాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగర శివారులోని పలు కాలనీలలో ఆయన పర్యటిస్తూ.. కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 15న సోమవారం టౌవర్ క్లాక్ దగ్గర ఉన్న ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుండి వేలాది మంది ర్యాలీగా వెళ్ళి ఆర్డిటి సంస్థ కు రెన్యువల్ చేయాలని... జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి , చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ ల ఢిల్లీకి వెళ్లి హోంమంత్రి అమిత్ షా ను కలిసి విషయం తెలియజేశారని, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా ఢిల్లీ వెళ్ళి కేంద్ర పెద్దలును కలిసి విషయం చెప్పినా స్పందించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ అఖిల పక్ష కమిటీ పోలికేక ద్వారా కేంద్ర ప్రభుత్వంలో చలనం తీసుకురావడానికి చేపడుతున్న ఈ ర్యాలీకి ప్రజలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



## కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### – రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ

పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ : బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు పరచాలని బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పుట్టపర్తిలో కలెక్టర్ టీఎస్ చేతన్ కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవ శంకరరావు పిలుపు మేరకు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నామాల శంకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీసీ నాయకులంతా కలిసి పుట్టపర్తి కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతపురం జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బీసి కుల జనగణన చేసి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు మాట్లాడుతూ బీసీల కుల గణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ జిల్లాలో బీసీ వర్గానికి చెందిన ఇద్దరు మంత్రులు సవిత, సత్యకుమార్ లు ఉన్నా కూడా బీసీల అభివృద్ధి, సాధికారత కోసం అరకొరగా తూతూ మంత్రంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.మా డిమాండ్లను నెరవే ర్చకపోతే ప్రతి నియోజకవర్గంలోనూ 60 శాతం బీసీలు ఉన్నారని గుర్తు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతిలో మహాత్మ జ్యోతిబా పూలే – సావిత్రిబాయి పూలే ల స్మృతి వనాన్ని దేశం గర్వించే రీతిలో నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి వెంకటర మణ, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు గిర్రాజు రవి, పట్టణ అధ్యక్షుడు బండి వెంకటేష్, ఉపాధ్యక్షులు గోగుల రవి, బిసి నాయకులు సామకోటి ఆది నారాయణ, శంకర, చంద్రశేఖర్,పల్లా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

తనకల్లు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని నల్లగుట్టపల్లె జడ్పీ హైస్కూల్లో శుక్రవారం డాక్టర్ లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిం చారు. మొత్తం 152 మందిని పరీక్షించగా, 11 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. కంటి చూపు మెరుగుపడేందుకు ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు వంటి పోషకాహార పదార్థాలు తీసుకో వాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఫ్రైడే పై హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి అవగా హన కల్పిస్తూ ప్రతి శుక్రవారం “ఫ్రైడే డ్రై డే” కార్యక్రమం నిర్వహించి పరిసర ప్రాంతాలతోపాటు, ఇంటిలో డ్రమ్ములలో నిల్వ నీరు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ గణేష్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి, సి హెచ్ ఓ మంజుల, ఏఎన్ఎం రెడ్డెమ్మ, ఆశా కార్యకర్తలు కళావతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మగాని పల్లెలో తిష్టవేసిన సమస్యలు

### – గ్రామంలో పారిశుద్ధ్య లోపం పలుచోట్ల తాగు నీటి పైప్ లైన్ లీకేజ్
### – కలుషితమవుతున్న తాగునీరు – పట్టించుకోని పాలకులు, ప్రభుత్వ అధికారులు

**హిందూపురం మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలం కొండూరు పంచాయతీ తిమ్మగాని పల్లె గ్రామం ఒకప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసి సమస్య పరిష్కరించుకున్న ఘన చరిత్ర గలదు. అయితే ప్రస్తుతం కనీస మౌలిక సమస్యలు పరిష్కరించుకోలేని గ్రామంగా మూగబోయింది.అందుకు నిదర్శనం గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాలఅని చెప్పవచ్చు. గ్రామంలో డ్రైనేజీల నిండా మురికినీరు నిండుకోవడం, డ్రైనేజీలు చుట్టుప్రక్కల పిచ్చి మొక్కల మొలసడంతో పాటు కొన్ని డ్రైనేజీలు పూడికి పోయాయి. ప్రధానంగా తిమ్మగానిపల్లి ఎస్సీ కాలనీలో డ్రైనేజీల్లో మురికి నీరు నిండుకోవడం, నివాస ప్రాంతాల వ్యర్థపనీరు, పైప్ లైన్లో లీకేజ్ అయ్యి మురికి గుంటలుగా దర్శనమిస్తున్నాయి, ఓవర్ హెడ్ ట్యాంక్ కింది భాగాన పూర్తిగా పారిశుధ్యం లోపించింది,తాగునీటి పైప్లైన్ లీకేజ్, మురికిగుంటగా తయారయింది, ఓ ప్రక్క పారిశుద్ధ్య లోపం మరో ప్రక్క ఎక్కడ పడితే అక్కడ పైప్లైన్ లీకేజ్ అవుతుండడంతో నీరంతా కలుషితంగా మారి కొంత మంది రోగాల బారిన పడ్డారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, ఎస్సీ కాలనీలో కాళీ





ప్రదేశాలతో పాటు డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు మీదుగా పిచ్చి మొక్కలు మొలసాయి, ఆఖరికి ఓ రహదారి లో విపరీతంగా పిచ్చి మొక్కల ఉండడంతో ఆ రహదారి రాకపోకలు స్తంభించిపోయాయి, ఎస్సీ కాలనీలో పూర్తిగా పారిశుద్ధ్యం లోపించడంతో ఈగలు దోమలు ఇతర క్రిమి కీటకాలు వృద్ధి చెంది రోగాలు తెచ్చిపెడుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇదేవిధంగా కొన్ని ప్రాంతాలలో వీధిలైట్లు వెలగక పోవడం తో రాత్రి వేళలో కారు చీకటిలో కాలం గడపాల్సిన పరిస్థితి దాపరిచిందని మహిళలు విమర్శిస్తున్నారు. గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తే శతకోటి వందనాలు తెలుపుతామని గంగమ్మ , రంగమ్మ, పార్వతమ్మ ,రమణమ్మ,గౌరమ్మ తదితరులు పేర్కొన్నారు. తమ గ్రామంలో నెలకొన్న సమస్య లు గూర్చి ఇటు పంచాయతీ పాలకులు గాని అటు అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దళిత రణభేరిని విజయవంతం చేయండి

### – బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పిలుపు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈ నెల 24వ తేదీన విజయవాడ లోని గాంధీనగర్, ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన “దశిత రణభేరీ” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి. రాయలసీమ ఇంచార్జి చిందనూరు నాగరాజు పిలుపునిచ్చారు. పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో దళిత రణభేరికి సంబంధించిన పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆయన శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ, నేడు అధికారంలో ఉన్న టీడీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారిపై ఎన్నో దాడులు జరిగాయని, జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ఇటీవల విడుదలైన ఎన్సీఆర్ బీ సర్వేలో కూడా దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులపై దాడులు జరిగినట్లు నివేదిక విడుదల చేసిందన్నారు. అంటే ప్రభుత్వాలు మారినా దళితుల పై దాడులు మాత్రం అగడం లేదని . రెడ్డి, కమ్మ కులస్థుల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన కులాలను వైఎస్సార్సీపీ, తెలుగుదేశం పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రం వాడుకుంటున్నాయని విమర్శించారు. ఈ ఆగడాలకు కళ్లెం వేయాలంటే అణగారిన కులాల ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి దొల్ల పార్టీల భరతం పట్టడానికే మాన్యవర్



కాన్షీరాం బీఎస్పీని స్థాపించాడన్నారు. బెహన్ మాయావతి నాయకత్వంలో బీఎస్పీ దశితులపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా పోరాటం చేస్తోందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు ఆగేంతవరకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం సిద్ధించేవరకు మాన్యవర్ కాన్షీరాం కలలు నిజం చేసేందుకు బహుజనులంతా ఏకమై పోరాటాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కావున బహజనులంతా దళిత రణభేరికి తరలివచ్చి విజయభేరి మోగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జులు నాగరాజు, కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, కార్యదర్శి తిప్పేస్వామి, ఫకృద్దీన్, రాజు, మండల అధ్యక్షులు నింగప్ప, మల్లికార్జున, పెద్దగంగాధర, నేమకల్లు గంగప్ప, హనుమంతు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి..

### – ఏపీటీఎఫ్ యూనియన్ నాయకుల డిమాండ్

మడకశిర,మేజర్ న్యూస్:రాష్ట్ర ఏపీటీఎఫ్ సంఘం పిలుపు మేరకు స్థానిక పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం యూనియన్ సభ్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు.. నిరసన వారంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం యూనియన్ నాయకులు నల్ల రిబ్బన్ లను ధరించి, ఉపాధ్యాయుల సమస్యలపై నిరసన కార్యక్రమం చెపట్టారు.. అనంతరం తహసిల్దార్ కు వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా. ఏపీటీఎఫ్ . స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొనంకి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి లతారామకృష్ణ, జిల్లా కార్యదర్శి అంజన మూర్తి, స్టేట్ కౌన్సిర్ గవ్వల రామకృష్ణ,.మండల అధ్యక్షులు సిద్దార్థ ప్రధానకార్యదర్శి రవి ప్రసాద్ లు మాట్లాడుతూ,.ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి ఉన్న 4 డి . ఎ.లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, సీపీస్ ను రద్దు చేసి




ఒపీసీ ని అమలు చేయాలని, అదేవిధంగా ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో..రఘునందన్ రావు, పుష్పలత, భాగ్యలక్ష్మి, మోహన్, రాఘవేంద్ర, మోహన్ , బాలమురళీ ,ఆదినారాయణ ,రాఘవేంద్ర , బాలరాజు, హరీష్ రావు ,షేక్షవాలి, హరీష్, పరందములు, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## కదిరి వైసిపి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కనుమల విజయలక్ష్మి



తనకల్లు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలుగా మండల కేంద్రానికి చెందిన కనుమల విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అధికారిక ఉత్తర్వులు శుక్రవారం అందినట్లు ఆమె వెల్లడించారు. నియోజకవర్గ మహిళా విభాగానికి అధ్యక్షురాలిగా తన ఎంపికలో సహకరించిన వైయస్సార్సీపి కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా శక్తి సమీకరణతో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ఆవిర్భావం నుంచి గడిచిన 13 సంవత్సరాలు తనకల్లు మండల మహిళా విభాగం అధ్యక్షురాలు విజయలక్ష్మి కొనసాగుతూ, గ్రామ స్థాయిలో పార్టీ కి పునాదులు బలపరిచే కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించారు. పార్టీ ఆవిర్భావ దశ లోనే మహిళా కార్యకర్తలు సమీకరించి ప్రజల్లో విశ్వాసం కల్పించడంలో ముం దుండిన ఆమెను, నియోజకవర్గ స్థాయి అధ్యక్షురాలిగా నియమించడం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కదిరి నియోజక వర్గంలో పార్టీ విస్తరణ, అభివృద్ధి, మహిళా సమస్యల పరిష్కారమే తన ముఖ్య ధ్యేయమని ఆమె తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కదిరి, మలక వేముల సబ్ స్టేషన్ పరిధిలో చేపట్టిన నవీకరణ, మరమ్మత్తుల కారణంగా శనివారం మలకవేముల, కదిరి సబ్స్టేషన్ పరిధిలో గల ఐదు ఫీడర్లలో ఉదయం ఏడు గంటల నుండి సాయంకాలం 5, 30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని వినియోగదారులు సహకరించాలని ఏఈ శివతేజ ఒక ప్రకటన లో తెలిపారు. మలక వేముల మల్లేపల్లి ఫీడర్, 33 కెవి మలకవేముల కొండవారి పల్లి ఎన్.హెచ్ క్యాంప్ (ముదిగుబ్బ ఫీడర్). కదిరి ముదిగుబ్బ మెయిన్ లైన్ (ముదిగుబ్బ ఫీడర్). లెవెన్ కె.వి మల్లేపల్లి లీడర్. లెవెన్ కె.వి సత్యసాయి ఫీడర్. పట్నం ఎల్ టి లైన్లలో చేపట్టిన అభివృద్ధి పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినదని ఆయన తెలిపారు.

## ముతవల్లి అబూబకర్ సిద్ధిక్ సేట్ భౌతికకాయానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం జామియా మసీదు ముతవల్లీ అబూబకర్ సిద్ధిఖ్ సేట్ బెంగళూరులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ సిద్దిక్ షేట్ పార్థివదేహానికి నివాళలర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మీకు ఎల్లవేళలా అల్లాహ్ తోడుంటాడని, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు బాస్కర్(బాచి), అమరనాథ్, డైమండ్ బాబా, అన్వర్, సురేష్ నాయక్ తదితరులు నివాళులర్పించారు.

## వైసీపీ సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఆకస్మిక మృతి

**– నివాళులర్పించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైసీపీ సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. ఆయన తన తోటలో కూలీలతో పని చేయిస్తుండగా.. అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో... ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి సతీమణి తొబ్దుర్తి కవితమ్మ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా పని చేశారు.కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం కొనసాగిన తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్ వెంట నడిచారు.తోపుదుర్తి భాస్కర్‌రెడ్డితో మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ఆత్మీయ అనుబంధం ఉంది. సమాచారం తెలిసిన అనంత వెంకటరామిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా

## భవాని రవికుమార్ ప్రమాణ స్వీకారోత్సవం..

**– ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర చైర్మన్ పట్టాభిరామ్, మేనేజింగ్ డైరెక్టర్ సునీల్**

**– ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు భవాని కృతజ్ఞతలు..**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ప్రతిష్టాత్మక స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ గా అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి నారాయణ స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర చైర్మన్ పట్టాభిరామ్, మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధిలో నా యొక్క విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని భవాని రవికుమార్ మన:పూర్వకంగా ప్రమాణం చేశారు. భవాని రవికుమార్ పదవి స్వీకారోత్సవం సందర్భంగా అనంత నుండి పలువురు జనసేన నాయకులు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భవానికి జనసేన రాష్ట్ర నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు చిరంజీవి యువత శుభాకాంక్షలు తెలిపారు. తన పై ప్రగాఢ విశ్వాసంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మా అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భవాని అన్నారు.

## దుర్గంలో తాగునీటి సరఫరాను మెరుగుపరుస్తాం

**– తాగునీటి పైపులైను పనుల భూమిపూజలో ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన తాగునీటి సరాఫరా ద్వారా రాయదుర్గం పట్టణంలో తాగునీటి సరఫరాను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని బళ్లారి రోడ్డులో శుక్రవారం ఆయన మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్పతో కలిసి పైపులైను పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో పట్టణ ప్రజలు నన్ను 16వేల మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. తనపై ఉంచిన నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నెరవేర్చడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. గత టీడీపీ పాలనలో ఆగిన రైల్వే వంతెన పనుల పూర్తితో పాటు మౌళిక వసతుల కల్పనకు పెద్దపేట వేస్తామన్నారు. కణేకల్లు రోడ్డులో ఉన్న ఫిల్టర్ ఫాయింట్ నుండి పట్టణానికి తాగునీటిని సరాఫరా చేసే పైప్ లైన్ మరమ్మత్తులకు మరో రూ.40 లక్షలు మంజూరయ్యాయని, ఆ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. ఇతర పట్టణాలకు తీసిపోని విధంగా రాయదుర్గం మున్సిపాల్టీని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంతి, పద్మజ, శారద ,నాయకులు టంకశాల హనుమంతు, బండి చిన్న , పొరాళు పురుషోత్తం, గాజుల వెంకటేశులు, కడ్డిపుడి మహబూబ్ భాష, వేణు, వై. వెంకటేశులు, రావుత్ రాజశేఖర్, ఎల్లప్ప, తిప్పేస్వామి, బండి భారతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించాలి

**– జిల్లా రైతు సంఘం నాయకుల డిమాండ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని పీఏబీఆర్, మిడ్ పెన్నర్ జలాశయాలు కింద ఉన్న ఆయకట్టుకు నీరు విడుదల కోసం జిల్లా నీటిపారుదల మండలి సమావేశం ( ఐఏబి) వెంటనే నిర్వహించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం నగరంలో హెచ్ ఎల్ సి ఆఫీసు ముందు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,పండ్లతోటలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు రాయుడు ,రాజారామ్ రెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు చెన్నారెడ్డి ,వలీ ,భాస్కర్ రెడ్డి, పోతలయ్య ,రైతులు వెంకట కొండ రెడ్డి పల్లి శ్రీనివాసులు , సాయికుమార్, లక్ష్మణ్ కుమార్ ,జయమ్మ ,ఈరప్ప వెంకటేష్, మల్లి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖరీఫ్ లో వర్షాలు సకాలంలో రాకపోవడంతో 87 వేల హెక్టార్లలో పంటలు సాగు చేయకుండా బీడుగా పెట్టారన్నారు.ఈ సంవత్సరం కర్ణాటక పై భాగంలో కురిసిన వర్షాలకు తుంగభద్ర డ్యామ్ నిండడంతో జిల్లా రైతులు సకాలంలో నీరు వస్తుందని, పంటలు సాగు చేసుకోవచ్చని ఆశగా ఉన్నారని, తుంగభద్ర జలాశయం నుండి 24.068 టీఎంసీలు కేటాయించినట్లు అధికారులు ప్రకటించారని, సకాలంలో జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించి ఆయకట్టుకు నీరు విడుదల చేస్తారని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. కానీ ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం కారణంగా ఐఏబి సమావేశం జరపకుండా ఉండడంతో ఆయకట్టు నీరు ఎప్పుడు ఇస్తారో అని రైతులలో ఆందోళన నెలకొందన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు వెంటనే జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించి మిడ్ పెన్నర్ దక్షిణ కాలువ, ఉత్తర కాలువ, తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ కాలువకు ఇతర కాలువలకు చెరువులకు పీఏబీఆర్ కుడి కాలువ కింద ఉన్న చెరువులకు నీరు సకాలంలో ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి : ఏపీటిఎఫ్

### సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ బెలుగుప్ప మండల శాఖ, జిల్లా శాఖ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి రాము, రాష్ట్ర కౌన్సిలర్ తిప్పేస్వామి, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు చెక్కెతిప్పేస్వామి, జిల్లా కౌన్సిలర్ కుంటాల నాగేంద్ర మోహన్ రాజ్, కార్యకర్తలు ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ పి టి ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాలం పూర్తి అయినా ఉపాధ్యాయ, ఉద్యోగస్థుల సమస్యలు పరిష్కారం చేయక పోవడం దురదృష్టకరం అన్నారు. ఈ క్రింది డిమాండ్ లను పరిష్కరించాలన్నారు. 12వ పిఆర్సి వెంటనే ప్రకటించి ఐఆర్ ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్లు చెల్లించాలన్నారు. ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలనీ, అసిస్టెంట్ బుక్స్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం చేయక పోవడం అన్యాయం అన్నారు. వెంటనే సమస్య లు పరిష్కారం చేయాలని లేకపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం సమస్యతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు లక్ష్మి, పత్తి సురేష్, నాగార్జున రెడ్డి, రామ్మోహన్, విజయలక్ష్మి, కవిత, చంద్రకళ, సరస్వతి, గోపాల్ రెడ్డి, గంగాధర్ నాయుడు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలను... తక్షణమే పరిష్కరించాలి

### ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ ప్రతినిధుల డిమాండ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలల కాలం గడిచిపోయిందని, ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలన్న ధోరణి ప్రభుత్వంలో ఇంతవరకు లేకపోవడం బాధాకరమని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బండారు నారాయణస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద జోన్ ప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి వెంటనే ప్రకటించి, 4 పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ సంబంధించి 57 మెమోను అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు అసెస్మెంట్ పుస్తకాలు రద్దు చేయాలని, పెండింగులో ఉన్న ఆర్ పి బకాయి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషాకు అందజేశారు. తహసిల్దార్ స్పందించి తమ వినతిని ప్రభుత్వం దృష్టికి పంపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు డి పాండురంగ, ప్రధాన కార్యదర్శి బి సి ఓబన్న, జిల్లా కౌన్సిలర్ వై. భువనేశ్వర్ చౌదరి, ఆర్ లోకేష్, ఆదినారాయణ, అశోక్, మునిస్వామి, ఎం శ్రీనివాసులు, రాజేష్, మహేశ్వరప్ప, కళ్యాణ్ కుమార్, గోవర్ధన్, తలారి గోపాల్ కె రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి కాలనీలో వర్షానికి రోడ్లు ధ్వంసం

### న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు కాలనీలో సందర్శన

### అధికారులు స్పందించి రామిరెడ్డి కాలనీలో రోడ్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో ఆలూరు రోడ్ రామిరెడ్డి కాలనీని న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించి కాలనీ ప్రజలతో మాట్లాడి రోడ్ల పరిస్థితిని పరిశీలించడం జరిగినది. ఈ కాలనీ ఏర్పడి దాదాపుగా 25 సంవత్సరాలు అవుతున్న ఇక్కడి ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలను కల్పించడంలో పాలకులు పూర్తి వైఫల్యం చెందినారు. ఈ కాలనీలో దాదాపుగా 300 కుటుంబాలు నిరుపేదలు జీవించుచున్నారు. వీరందరూ చిన్నచిన్న కూలి పనులు చేసుకుని బతుకుతున్న నిరుపేదలు కాలనీలో మట్టి రోడ్లు, గుంతలు ఉండడంతో వర్షం వస్తే పూర్తిగా బురదతో నిండిపోయి కాలు తీసి కాలు పెట్టలేని పరిస్థితి ఉన్నది. దీనితో కాలనీ ప్రజలు వర్షం వచ్చినప్పుడు నడవాలంటే నరకయాతనను అనుభవించడం జరుగుతున్నది. ఈ విషయం మీద కాలనీ ప్రజలు, మేము మున్సిపల్ అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించడం లేదు, కాలనీ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతున్నారని ప్రభుత్వం మీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రామిరెడ్డి కాలనీలో సిసి రోడ్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతున్నాము. రామిరెడ్డి కాలనీ సందర్శించిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, ఆశా బి, మాబూనీ, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రాందాస్, నారాయణ, భాష తదితరులు పాల్గొన్నారు.

## 22 నుంచే దసరా సెలవులు ఇవ్వాలి...

### గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యా క్యాలెండర్ ప్రకారం సెలవులు 24 నుంచి ఇస్తున్నారు. కానీ పండుగ 22న ప్రారంభమవు తుంది కాబట్టి.. ఆ రోజు నుంచే సెలవులు ఇవ్వాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గుజ్జల శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్ ప్రభుత్వాన్ని కోరారు. భారతదేశంలో మరో పెద్ద పండుగ వేడుకలకు రెడీ అవుతోంది. దసరా వేడుకలు, దేవీ నవరాత్రు లు, బతుకమ్మ ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ పండుగకు విజయదశమి అనే మరో పేరు కూడా ఉంది. నవరాత్రి చివర్లో వచ్చే ఈ పర్వదినం, దేశంలోని హిందువుల అతిపెద్ద పండుగలలో ఒకటి. ప్రతి సంవత్సరం దసరా తేదీ మారుతుంది. 2025 దసరా తేదీ తెలుగు క్యాలెండర్ ప్రకారం, దసరా పండుగ ఆశ్వయుజ మాసంలో వస్తుంది. అశ్వయుజ శుక్లపక్ష దశమినే విజయ దశమిగా జరుపుకుంటారు. ఈ ఏడాది ఈ పర్వదినం అక్టోబర్ 2న వచ్చింది. దసరా నవరాత్రులు 2025 సెప్టెంబర్ 22 నుంచి మొదలై, అక్టోబర్ 2న విజయదశమితో ముగుస్తాయి.దసరా నవరాత్రులు సెప్టెంబర్ 22 వ తేదీ నుంచే మొదలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రోజు నుంచే స్కూళ్లకు సెలవులు ప్రకటించాలని రవీంద్రనాథ్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : దివంగత కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దామని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణమూర్తి, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో దివంగత కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దివంగత కామ్రేడ్ ఏచూరి నిరంతరం కార్మిక కర్షక, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో విధాల పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, కుమ్మరి వెంకటేశులు, కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అదనపు కార్మికుల కడుపు కొడుతున్నారు..

### తక్షణమే బకాయి వేతనం బిల్లులు చెల్లించాలి...

### అనంతపురం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థలు పనిచేస్తున్న 131 మంది అదనపు పారిశుద్ధ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకుండా కడుపు కొడుతున్నారని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజా, మున్సిపల్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులను సిఐటియు నాయకులు నిలదీశారు. ఆరోగ్య విభాగం ఎఫ్ వన్ సందీప్ అదనపు కార్మికుల బిల్లుల ఫైల్ విషయంలో తీవ్ర జాప్యం చేయటాన్ని వారు ఆక్షేపించారు. సందీప్ చాలాసేపు వాగ్వివాదానికి దిగారు. వినాయక నిమజ్జనం సమయంలో కావచ్చు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన విషయంలో కావచ్చు 131 మంది అదనపు కార్మికులు నిద్రాహారాలు మాని పనిచేస్తే వారికి రావలసిన జీతాలు కూడా చెల్లించకపోవడం ఏమిటని దుయ్యబట్టారు. పెద్దల పండగ, దసరా పండగ ఉన్న నేపథ్యంలో ఈనెల 21 లోపు బిల్లులు చెల్లించకపోతే నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల తీరును తూర్పార పట్టడమే కాకుండా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి సాకే తిరుమలేష్, కోశాధికారి మరియమ్మ, సహాయ కార్యదర్శి బండారి ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు బంగ్లా రాఘవ, కమిటీ సభ్యులు కమల్, రామన్న, రామంజి, శంకర్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి భాస్కర్ రెడ్డికి నివాళులర్పించిన తలారి రంగయ్య



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కళ్యాణ్ దుర్గం వైసీపీ ఇన్చార్జ్ తలారి రంగయ్య తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రాప్తివదేహానికి నివాళులర్పించారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతి పట్ల అనంతపురం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సంతాపం ప్రకటించారు. పార్టీకి, ప్రజలకు విశేషంగా సేవలందించారని అలాంటి నేతను కోల్పోవడం నిజంగా తీరని లోటని తలారి రంగయ్య పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ అన్ని విధాలుగా మీకు అండగా ఉంటాదని తలారి రంగయ్య కుటుంబ సభ్యులతో పేర్కొన్నారు. జెడ్పి చైర్ పర్సన్ గిరిజమ్మ, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు సహకారమందిస్తా..

### ఎమ్మెల్యేను కలిసిన వడ్డే ఓబన్న జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయింపు విషయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం ఎమ్మెల్యేను వడ్డే ఓబన్న జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి, వడ్డే ఓబన్న విగ్రహం నిర్మాణం కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ.. తక్షణమే విగ్రహం నిర్మాణ పనులు ప్రారంభించాలని, తను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తక్షణ స్పందన పట్ల వడ్డే ఓబన్న జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మల్లెల జయరాం, వడ్డే గోపాలకృష్ణ, కుంచపు వడ్డే వెంకటేశులు, వీకే గంగన్న, డాక్టర్ కొల్లాయప్ప, లాయర్ మూర్తి, టైలర్ వెంకటేష్, గంగాధర్, ముత్తన వెంకటరాముడు, మంజుల నారాయణ, వల్లపు సూర్య ప్రకాష్, నెట్టికంటి గోగుల రామకృష్ణ, పీట్ల రవీంద్ర, వల్లపు కృష్ణ, వల్లపు వేణు, గోగుల ధను, కుంచపు సూర్యనారాయణ,



# వర్షాకాలంలో రోడ్లపై గుంతలు

## - వాహనదారుల అవస్థలు

తాడిమర్రి , మేజర్ న్యూస్ : తాడిమర్రి నుండి ఆత్మకూరు వెళ్లేదారి చాల ప్రమాదకరంగా మారింది . వర్షాకాలం వచ్చిందంటే చాలు, రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారుతోంది. చిన్నపాటి వర్షానికే రోడ్లపై ఏర్పడిన గుంతలు మాయమైపోయి, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ గుంతలు వర్షపు నీటితో నిండిపోవడంతో వాటి లోతు, పరిమాణం తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారి దాదాపు 6 గ్రామాలకు వెళుతుంది .. రోడ్లపై ఏర్పడిన గుంతలను అధికారులు పట్టించుకోవడం లేదని, గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా మరమ్మతులు చేపట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ గుంతల వల్ల పడిపోవడమే కాకుండా, పెద్ద వాహనాలు ఆ గుంతల్లోంచి వెళ్లేటప్పుడు పక్కకు వెళ్లినా ప్రమాదాలు సంభవిస్తున్నాయి.అయితే శుక్రవారం పక్క గ్రామానికి చెందిన రైతు తన పొలంలో వరి నాట్లు కోసం వరినార ఆటోలో తీసుకొని వెళుతుండగా ఈ దారిలో శ్రీ వాసవి స్కూల్ దగ్గర రహదారిపై గల నీటి గుంతలో దిగబడి పోయింది, అందులో చుట్టుపక్కల వారు సాయం చేసి వరినాటు ఉన్న ఆటోను బయటకు తీసారు ప్రతినిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందులో ఇక్కడ వంక పోతుంది . ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఇదే సమస్య తలెత్తుతున్నా, అధికారులు శాశ్వత పరిష్కారం చూపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లపై గుంతలు ఏర్పడడానికి నాణ్యత లేని పనులే కారణమని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన రోడ్లపై గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ వర్షాకాలం మరింత కష్టంగా మారుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



తాడిమర్రి మేజర్ , న్యూస్ : చదువుకున్న 1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, తమ మాతృ సంస్థ పట్ల తమకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. ఈరోజు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 1991-92 బ్యాచ్ తరపున పూర్వ విద్యార్థి పేరు మాట్లాడుతూ, తమ చదువు పూర్తయిన తర్వాత కూడా తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా సాయం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, వాటి ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు. ఈ క్రీడా దుస్తులు విద్యార్థులను క్రీడల పట్ల మరింత ఆసక్తి పెంచుకునేలా ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి వెంకటేశ్వరులు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల గొప్ప మనసును అభినందించారు. వారి సహకారం పాఠశాలకు ఎంతో ఉపయోగకరమని, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ డ్రెస్సుల పంపిణీ విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం అరుణ ,పిడి ప్రతాప్ రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల ప్రతినిధులు కుల్లాయి రెడ్డి, కాటమయ్య, రామ్మోహన్ రెడ్డి, ఆదినారాయణ , పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీ నిలబెట్టుకో.. చంద్రబాబు

# బీసీల కుల జనగణన చేపట్టాలి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు - డీఆర్వోకు వినతి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : నాటి నుంచి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా.. కేవలం బీసీలను వెన్నెముక అంటూ.. ఓటు బ్యాంకుగా చూస్తున్నారే కానీ, బీసీలకు చేసిందేమీ లేదని, ఇప్పటికైనా బీసీలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో మలోలను కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో.. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఆర్ నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ అనిల్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. అనాదిగా ఆదిపత్య పెత్తందారి సమాజంలో అణచివేత-పీడన- దోపిడీలకు గురవుతూ, అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న బీసీలకు ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే 'ప్రత్యేక రక్షణ చట్టం' తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. ఏడాదిన్నర గడుస్తున్నా, ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. అలాగే చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులు, నామినేషన్ పనులలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతామని మరో వాగ్దానం చేశారన్నారు. వాస్తవంగా బీసీ సమాజం ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగానే బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కోరుతున్నామన్నారు. ఏప్రిల్‌తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్న వేళ, మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహిస్తామని ఎలక్షన్ కమిషన్ తెలుపుతోందని, కానీ ఇంతవరకు రాష్ట్రంలో కుల గణనను సమగ్రంగా నిర్వహించకుండా, స్థానిక ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేయకుండా, బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు ఎలా నిర్వహిస్తారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏప్రిల్ తరువాత ఆరు నెలలలోపు కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు జరిపే వీలున్నందున, ఈలోపే రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరిపి, ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేసి, బీసీలకు 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. రాజ్యాంగ, న్యాయపర చిక్కులన్నింటినీ అధిగమించి, కూటమి ప్రభుత్వం తప్పక బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా దామాషా మేరకు బీసీ సబ్‌ప్లాన్ రూపొందించి, ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా నిధులు ఖర్చుయ్యేలా చూసి, బీసీల సాధికారితకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలేల స్మృతి వనాన్ని సకల సదుపాయాలతో, ప్రపంచంలోనే అద్భుత కళాఖండంగా, దేశం గర్వించే రీతిలో నిర్మాణం జరపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా యువజన అధ్యక్షులు మనోజ్‌కుమార్, జిల్లా బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షులు కేశవ కుమార్, నగర అధ్యక్షులు భరత్ యాదవ్, యువజన నాయకులు గౌతం, కోటి రామాంజి, శివప్రసాద్ ఆచారి, శంకర్ గౌడ్, శోభనాచారి, మల్లికార్జున గౌడ్, జయాచారి, చిట్టేకార శీను తదితరులు పాల్గొన్నారు.